NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

APTEL/2009/31957 తెలుగు దినపత్రిక



3 లో..

**పెట్రోల్, డీజిల్‌ను జిఎస్‌టిలోకి తేవాలి**




3 లో..

**తమిళనాడులో టాటా మోటార్స్ భారీ ప్లాంట్**

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, మంగళవారం 01-10-2024 సంపుటి : 15 సంచిక : 95, పేజీలు 13 వెల : 4/-



# ఆదివారం కూల్చివేతలా...

## హైకోర్టు ఆగ్రహం

హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణలో భాగంగా సెలవు దినాల్లో ఎలా కూల్చివేతలు చేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి పనులకు పాల్పడితే ఇంటికి వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఈ మేరకు అమీన్ పూర్ తహసీల్దార్ కు హెచ్చరికలు జారీ చేసింది.అమీన్ పూర్ లో ఇటీవల కూల్చిన భవనంపై ఆ ఇంటి ఓనర్ హైకోర్టు ను ఆశ్రయించారు.. దీనిపై విచారణ నేడు చేపట్టిన హైకోర్టు కూల్చివేతలపై ఆగ్రహం వ్యక్తం చేసింది.

వార్త 2లో




# దసరాకు ముందే డిఎస్‌సి నియామకాలు.. రేవంత్

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి


రాష్ట్రంలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి 1:3 ప్రాతిపదికన ఫలితాలు విడుదల చేశామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మార్చి 1న డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేశామని, జూలై 18 నుంచి ఆగస్టు 5 వరకు పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్షలకు 2,46,584 మంది హాజరు అయ్యారని తెలిపారు. 66 రోజుల్లో పరీక్షలు నిర్వహించి, ఫలితాలు విడుదల చేయడంలో పేద ప్రజల పట్ల మా చిత్తశుద్ధి కనిపిస్తోందన్నారు. విద్యాశాఖ అధికారులు అతి తక్కువ సమయంలో ఫలితాల కోసం విశేష కృషి చేశారని, వారి అందరినీ సీఎం అభినందించారు.

## 9లోగా నియామకాలు

ఫైనల్ నియామకాలు దసరా పండుగ లోపు చేస్తామని సీఎం చెప్పారు. అక్టోబర్ తొమ్మిదో తేది లోపు సర్టిఫికెట్ వేరిఫికేషన్ చేసి ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందజేస్తామన్నారు. తెలంగాణలో దసరా పండుగ ప్రతీ ఒక్కరు ఘనంగా నిర్వహించుకుంటారని చెప్పారు. బీఆర్ ఎస్ పదేళ్లలో ఏడు వేల టీచర్ పోస్టులే భర్తీ చేశారని, అతి తక్కువ టైంలో 11 వేల 62 ఉద్యోగాలు భర్తీ చేస్తున్నామని ఆయన తెలిపారు.

## త్వరలో గ్రూప్-1 ఫలితాల వెల్లడి

గ్రూప్-1 ఫలితాలను త్వరలో వెల్లడిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేస్తామని కూడా చెప్పారు. గ్రూప్ 1 ఫలితాలు ప్రకటించి, వారిని తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం చేస్తామన్నారు. తీవ్రమైన నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం గ్రూప్ 1,2,3 పోస్టులను అంగడి సరుకుల్లా మార్చిందని విమర్శించారు.



# వివిధ కేసుల పురోగతిపై చంద్రబాబు సమీక్ష ..

**మద్యం,గనుల స్కామ్ పై అరా**

**ఫైబర్ నెట్,భూకబ్జాల దర్యాప్తు వివరాలు సేకరణ**

**కేసులు దర్యాప్తు వేగవంతం చేయాలని అదేశం**

అమరావతి నీలగిరి వార్త ప్రతినిధి

మద్యం, గనులు, ఫైబర్ నెట్, భూకబ్జాలు, మదనపల్లె ఫైల్స్ వంటి వాటిల్లో దర్యాప్తు పురోగతిపై చర్చించారు సీఎం చంద్రబాబు.. ఇప్పటికే ఏపీఎండీసీ మాజీ ఎండీ వెంకట్రామిరెడ్డిని అరెస్ట్ చేశామని సీఐడీ అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు.. మరోవైపు.. మద్యం, ఫైబర్ నెట్ భూ కబ్జాల కేసుల్లో దర్యాప్తు ఎంత వరకు వచ్చిందని ఆరా తీశారు సీఎం. ఏపీ బెవరేజెస్ మాజీ ఎండీ వాసుదేవ రెడ్డి అవినీతి వ్యవహారంపై విచారణపై సమీక్షలో ప్రస్తావించారు.. మదనపల్లెలో తగులబడిన ఫైళ్లు ఘటన దర్యాప్తు ఎంత వరకు వచ్చిందని ప్రశ్నించారు.. దర్యాప్తు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం చంద్రబాబు.. మరోవైపు.. దర్యాప్తు సంస్థల అధినేతలతో సమావేశం నిర్వహించి వివిధ కేసుల దర్యాప్తు వివరాలను తెలుసుకున్నారు..ఈ సమావేశానికి డీజీపీ సీఎస్ సహా వివిధ దర్యాప్తు సంస్థల అధినేతలతో సమీక్ష నిర్వహించారు సీఎం..ఈ సమీక్షలో హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్, సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ పాల్గొన్నారు..



# దసరాకు ఆరు వేల ప్రత్యేక బస్సులు .. సజ్జనర్

- హైదరాబాద్ శివారు నుంచి వివిధ ప్రాంతాలకు సర్వీస్‌లు
- ఓఆర్ఆర్ మీదుగా విజయవాడ, బెంగళూరు బస్సులు
- కరీంనగర్, నిజామాబాద్ మార్గాల్లో ఎలక్ట్రిక్ బస్సులు
- టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ వెల్లడి

వార్త 2లో

ట్రాఫిక్ రద్దీ నేపథ్యంలో ప్రయాణికుల సమయాభావం తగ్గించేందుకు హైదరాబాద్ శివారు ప్రాంతాల నుంచి దసరాకు ప్రత్యేక బస్సులను నడపాలని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. సొంతూళ్లకు వెళ్లే వారి కోసం ఎంజీబీఎస్, జేబీఎస్, ఎల్బీనగర్, ఉప్పల్, ఆరాంఘర్, సంతోష్ నగర్, కేపీహెచ్‌బీ, తదితర ప్రాంతాల నుంచి స్పెషల్ సర్వీసులను అందుబాటులో ఉంచనుంది.

**పట్టభద్రుల ఓటర్ల నమోదుకు నోటిఫికేషన్ విడుదల చేసిన ఈసీ**



వార్త 2లో

# రైతు సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలం

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

కేసీఆర్ పదేళ్ల పాటు చాలా హామిలు ఇచ్చి రైతులను మోసం చేశారని.. దీంతో ఎందరో అన్నదాతలు ఆత్మహత్య చేసుకున్నారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఆరోపించారు. చనిపోయిన రైతు కుటుంబాలను కనీసం పరామర్శించని బీఆర్ఎస్ నేతలు ఇవ్వాళ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని మండిపడ్డారు. పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ఏనాడు భూసార పరీక్షలు చేయలేదని చెప్పారు. నాడు బీఆర్ఎస్ నేడు కాంగ్రెస్ అదే విధానాన్ని అవలంభిస్తున్నాయని ధ్వజమెత్తారు. ఇవాళ(సోమవారం) ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో రైతు దీక్ష జరిగింది.



ఈ దీక్షలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ... రైతు సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు.

# కేసీఆర్‌కు పట్టిన గతే రేవంత్‌కు పడుతుంది.. ఎంపీ అరవింద్ ఫైర్

నిజామాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి


కాంగ్రెస్ రైతులను నమ్మించి మోసం చేసిందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ విమర్శించారు. మహేశ్వర్ రెడ్డి బీజేఎల్పీ నేత అయినప్పటి నుంచి కాంగ్రెస్ ప్రభుత్వానికి చెందిన ఎన్నో స్కాములు, అవినీతిని బట్టబయలు చేశారని అన్నారు. కాంగ్రెస్‌కు హైదరాబాద్‌లో సీట్లు రాలేదు.. ఆ పార్టీ ఎమ్మెల్యేలకు గ్రామీణ ప్రాంతాల్లో ఓట్లు వచ్చాయని చెప్పారు. ఇవాళ(సోమవారం) ఇందిరా పార్క్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో రైతు దీక్ష జరిగింది. ఈ దీక్షలో ఎంపీ ధర్మపురి అరవింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర విమర్శలు గుప్పించారు.అందుకే ఇక్కడ పేదల ఇళ్లను కూలుస్తున్నారని విమర్శించారు. తొమ్మిదేళ్లు తెలంగాణలో ప్రజా కంటగింపు పాలనను చూశామన్నారు. కేసీఆర్ ఇక అధికారంలోకి రాడని.. నేరుగా సీఎం రేవంత్‌రెడ్డి పేదల ఇళ్లను కూలుస్తున్నారని మండిపడ్డారు. ముస్లింలను ఒకలా.. హిందువులను మరోలా చూస్తున్నారని ధ్వజమెత్తారు. హిందువుల ఇళ్లను మాత్రమే హైడ్రా కూలుస్తుందని ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వంలో రైతు రుణమాఫీలేదు.. రైతు భరోసా లేదు.. బోనస్ ముచ్చటే లేదని మండిపడ్డారు.



# వన్ నేషన్ పేరిట హక్కులను కాలరాస్తున్న కేంద్రం

హైదరాబాద్: నీలగిరి వార్త ప్రతినిధి

వన్ నేషన్ పేరిట హక్కులను కేంద్ర ప్రభుత్వం కాల రాస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ విమర్శలు చేశారు. వన్ నేషన్ పేరుతో హక్కులను కాలరాస్తు ఆర్డినెన్సులు తీసుకొచ్చే ఆలోచనలను కేంద్రం చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. అదే జరిగితే ప్రజాస్వామ్యం ఉండదని హెచ్చరించారు. రాజ్యాంగాన్ని పూర్తిగా నాశనం చేసేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నాలు తీవ్రంగా చేస్తోందని ఆరోపించారు. ఈ



విషయంపై దేశవ్యాప్తంగా పోరాటానికి సిద్ధమవుతామని వార్నింగ్ ఇచ్చారు. నేపాల్‌లో అధిక వర్షాల ప్రభావం బీహార్ మీద పడిందని చెప్పారు. దాన్ని పరిశీలించడానికి కేంద్ర పార్టీ బృందం వెళ్తోందని తెలిపారు.



వార్త 2లో

**మూసి బాధితుల పాలిట కాలయముడిలా సీఎం రేవంత్ : కేటీఆర్**

# ఆదివారం కూల్చివేతలా... హైకోర్టు ఆగ్రహం

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

హైడ్రా కూల్చివేతలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణలో భాగంగా సెలవు దినాల్లో ఎలా కూల్చివేతలు చేస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇలాంటి పనులకు పాల్పడితే ఇంటికి వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఈ మేరకు అమీన్ పూర్ తహసీల్దార్ కు హెచ్చరికలు జారీ చేసింది.అమీన్ పూర్ లో ఇటీవల కూల్చిన భవనంపై ఆ ఇంటి ఓనర్ హైకోర్టు ను ఆశ్రయించారు.. దీనిపై విచారణ నేడు చేపట్టిన హైకోర్టు కూల్చివేతలపై ఆగ్రహం వ్యక్తం చేసింది.ఈ విచారణకు కమిషనర్ రంగనాథ్ వర్చువల్‌గా హాజరయ్యారు. అమీన్ పూర్ తహసీల్దార్ కోర్టులో హాజరై వివరణ ఇచ్చారు.కాగా, అమీన్ పూర్ తహసీల్దార్ 21వ తేదీన డిమాలిష్ కోసం మిషనరీ కావాలంటూ లేఖ రాశారని కోర్టుకు హైడ్రా కమిషనర్ తెలిపారు. మిషనరీ, మ్యాన్ పవర్ మాత్రమే పంపామని, ఎలాంటి కూల్చివేతలు చేయలేదని వివరణ ఇచ్చారు. ఇది ఇలా ఉంటే సెలవు దినాల్లో శని, ఆదివారాలు, సూర్యాస్తమయం తర్వాతనే ఎందుకు కూల్చివేతలు ఎందుకు కూల్చివేస్తున్నారని హైకోర్టు న్యాయమూర్తి అమీన్ పైర్ తహసీల్దార్‌ను ప్రశ్నించారు. సెలవుల్లో నోటీసులు ఎందుకు ఇస్తున్నారని, సమయం ఇవ్వకుండా అత్యవసరంగా కూల్చివేస్తున్నారని ప్రశ్నించారు. ఈ మేరకు గతంలో ఇచ్చిన తీర్పులను గుర్తు చేశారు.ప్రముఖ రాజకీయ నాయకులు, ఉన్నతాధికారుల మెప్పించేందుకు కూల్చివేస్తున్నారా? అయినా చట్ట విరుద్ధంగా పని చేయరాదని హైడ్రాకు కోర్టు నోటీసులు జారీ చేసింది. హైడ్రాకు చట్టబద్ధత, అధికారం ఏంటో చెప్పాలని, చట్టాన్ని ఉల్లంఘించి కూల్చివేతలు కూల్చేస్తున్నారని పేర్కొంది. సెలవు దినాల్లో కూల్చివేతలు చేయకూడదని తెలియదా? అని ప్రశ్నించింది. ప్రజలు ఇళ్లు ఖాళీ చేయకుంటే కూల్చేస్తారా? కోర్డు వద్దని చెబుతున్నా ఎందుకు కూల్చు తున్నారని ప్రశ్నించింది. ప్రభుత్వ ఉద్యోగులు ఆదివారం, సెలవు దినాల్లో ఇంట్లో ఉండకుండా ఎందుకు పనిచేస్తున్నారని అడిగింది. ఇళ్లను కూల్చే ముందు చివరి అవకాశం ఇస్తున్నారా? కనీసం చనిపోయే ముందు ఓ వ్యక్తికి చివరి కోరిక ఏంటి అని అడుగుతారు? అని మండిపడింది.

# దసరాకు ఆరు వేల ప్రత్యేక బస్సులు .. సజ్జనర్

హైదరాబాద్ శివారు నుంచి వివిధ ప్రాంతాలకు సర్వీస్‌లు

ఓఆర్ఆర్ మీదుగా విజయవాడ, బెంగళూరు బస్సులు

కరీంనగర్, నిజామాబాద్ మార్గాల్లో ఎలక్ట్రిక్ బస్సులు

టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ వెల్లడి

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

ట్రాఫిక్ రద్దీ నేపథ్యంలో ప్రయాణికుల సమయాభావం తగ్గించేందుకు హైదరాబాద్ శివారు ప్రాంతాల నుంచి దసరాకు ప్రత్యేక బస్సులను నడపాలని టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నిర్ణయించింది. సొంతూళ్లకు వెళ్లే వారి కోసం ఎంజీబీఎస్, జేబీఎస్, ఎల్బీనగర్, ఉప్పల్, ఆరాంఘర్, సంతోష్ నగర్, కేపీహెచ్‌బీ, తదితర ప్రాంతాల నుంచి స్పెషల్ సర్వీసులను అందుబాటులో ఉంచనుంది. ఐటీ కారిడార్ ఉద్యోగుల సౌకర్యార్థం గచ్చిబౌలి ఓఆర్ఆర్ మీదుగా విజయవాడ, బెంగళూరు, తదితర ప్రాంతాలకు బస్సులను నడిపేలా ప్లాన్ చేసింది. దసరా పండు గకు ప్రత్యేక బస్సులు, రద్దీ ప్రాంతాల్లో ప్రయాణికులకు కల్పించాల్సిన సౌకర్యాలపై తమ క్షేత్ర స్థాయి అధికారులతో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ వర్చ్వల్‌గా సమావేశమయ్యారు. ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేరవేయడంలో ఆర్టీసీ ఉద్యోగుల కృషి అభినందనీ యమన్నారు. గత దసరాతో పోల్చితే ఈ సారి మహాలక్ష్మి పథకం అమలు వల్ల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశముందని, గతంలో మాదిరి గానే ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ఉద్యోగులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. రద్దీని బట్టి ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచాలన్నారు.

# పట్టభద్రుల ఓటర్ల నమోదుకు నోటిఫికేషన్ విడుదల చేసిన ఈసీ

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలోని ఓటర్ల నమోదు కోసం ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. ఉమ్మడి కృష్ణా, గుంటూరు పరిధిలోని పట్టభద్రులు అక్టోబర్ 1 నుంచి నవంబర్ 6వ తేదీ వరకు తమ ఓటును నమోదు చేసుకోవాలని ఈసీ సూచించింది.నవంబర్ 23న పట్టభద్రుల ఓటర్ల జాబితా ముసాయిదాను ప్రకటిస్తారు. డిసెంబర్ 9వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించి.. అదే నెల 30వ తేదీన తుది జాబితాను వెల్లడిస్తారు. ఇక ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఓటర్ల నమోదుకు సంబంధించి ఈసీ ఇప్పటికే నోటిఫికేషన్ ఇచ్చింది.గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటు నమోదు కోసం ఫారమ్ 18 నింపాల్సి ఉంటుంది. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే నాటికి ఏదైనా డిగ్రీ పూర్తి చేసి.. ఎన్నికలు జరిగే జిల్లాల పరిధిలోని నివసించే వారందరూ గ్రాడ్యుయేట్‌గా తమ ఓటును నమోదు చేసుకోవచ్చు. గ్రాడ్యుయేషన్ ఎక్కడ పూర్తి చేసినా సరే ఆధార్‌లో ఉన్న అడ్రస్ ఆధారంగా తమ ఓటును నమోదు చేసుకోవడానికి వీలుంటుంది. అయితే అధికారులు వెరిఫికేషన్ కోసం వచ్చినప్పుడు దరఖాస్తుదారుడు ఒరిజినల్ సర్టిఫికెట్ చూపించాల్సి ఉంటుంది. ఓటు హక్కు నమోదు చేసుకునే అభ్యర్థులు గ్రాడ్యుయేషన్ ప్రొవిజనల్ సర్టిఫికెట్, ఆధార్, ఓటర్ ఐడీ, పాస్‌పోర్టు ఫొటోను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది.

# ఎపి వరదసాయానికి అందుతున్న విరాళాలు

స్కూల్స్ మేనేజ్ మెంట్స్ 50లక్షలు అందచేత

అమరావతి, నీలగిరి వార్త ప్రతినిధి

వరద బాధితుల కోసం విరాళాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. బాధితులను ఆదుకునేందుకు మరికొంతమంది ప్రముఖులు ముందుకొచ్చారు. సోమవారం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌ను కలిసి ప్రముఖులు విరాళాలు అందజేశారు. విజయవాడకు చెందిన ఇండిపెండెంట్ స్కూల్స్ మేనేజ్ మెంట్స్ అసోసియేషన్ (ఐసీఎమ్ఏ) ప్రతినిధులు రూ.50 లక్షల విరాళం అందజేశారు. అనంతపురానికి చెందిన కేఎమ్ షకీల్ సఫీ నేతృత్వంలో ఏపీ వక్ఫ్ ఇన్ స్టిట్యూషన్స్, ముతవల్లీస్ అండ్ మేనేజింగ్ కమిటీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.7,86,000 విరాళంగా అందజేశారు. తెనాలి పిడపర్తిపాలెంకు చెందిన అరుణోదయ మహిళా గ్రూప్ ఆధ్వర్యంలో రూ.1,21,000 విరాళం అందించారు. అలాగే మచిలీపట్నంకు చెందిన ఎమ్.ధనలక్ష్మి రూ.లక్ష విరాళం, అనంతపురానికి చెందిన గుండిగ నాగరాజు రూ.10వేలు విరాళం ఇచ్చారు. కష్టాల్లో ఉన్న వారికి తమవంతు సాయం అందించిన దాతలకు మంత్రి నారా లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. ÷రిద్దిరోజుల క్రితం గుంటూరుకు చెందిన దామచర్ల శ్రీనివాసరావు ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రతినిధులు రూ.6,01,116 , అమలాపురానికి చెందిన బోనం వెంకట చలమయ్య ఎడ్యుకేషనల్ సొసైటీ ఛైర్మన్ బోనం కనకయ్య రూ.5 లక్షలు, నంద్యాలకు చెందిన ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కాలేజీ ఎండీ ఎస్.దినేష్ రెడ్డి, కాలేజీ డీన్ బి.సూర్యప్రకాశ్ రెడ్డి రూ.4 లక్షలు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష నేతృత్వంలో ప్రజలు, వివిధ సంస్థల నుంచి సేకరించిన విరాళం రూ.2,95,000, నవ్యాంధ్రప్రదేశ్ అందజేశారు.

# మూసి బాధితుల పాలిట కాలయముడిలా సీఎం రేవంత్ : కేటీఆర్

హైదరాబాద్ నీలగిరి వార్త ప్రతినిధి

మూసి బాధితుల పాలిట కాలయముడిలా సీఎం రేవంత్ రెడ్డి తయారయ్యాడని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీ ఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో సోమవారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇవాళ దాదాపు 25వేల కుటుంబాలను రోడ్డున పడేస్తా.. లక్షమంది నిరాశ్రయులను చేస్తా. మూసి బాధితుల పాలిట ఒక కాలయముడిలా ముఖ్యమంత్రి మారారు. సీఎంని అడుగుతున్నా మీకు ఎవరు అధికారం ఇచ్చారు. తప్పు చేసింది ఎవరు ? శిక్ష ఎవరికి వేస్తున్నరు ? మీరు బాధితుల మాట, ఆక్రందనలు వినాలి.1994లో మీ కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడే మాకు పట్టాలు ఇచ్చారు. రిజిస్ట్రేషన్లు అయ్యాయి. అప్పటి నుంచి 30-35 సంవత్సరాలుగా కొందరు.. 50 సంవత్సరాల నుంచి ఉంటున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మాకు పట్టాలు వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో రిజిస్ట్రేషన్లు అయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మేం ఇండ్లు కట్టుకున్నాం అని వారు చెబుతున్నారు. వారంతా అడుగుతున్నారు. ఆనాడు రిజిస్ట్రేషన్ చేయించుకున్నప్పుడు.. బిల్డింగ్‌కు పర్మిషన్ ఇచ్చినప్పుడు.. ప్రాపర్టీ ట్యాక్స్ కట్టించుకున్నప్పుడు.. కరెంటు కనెక్షన్ ఇచ్చినప్పుడు.. మంచినీళ్ల బిల్లు కట్టునప్పుడు లేని అభ్యంతరాలు ఈ రోజుకు ఎందుకు వస్తున్నయని బాధితులు అడుగుతున్న సూటి ప్రశ్నకు ప్రభుత్వం వద్ద సమాధానం ఉందా ? అంటూ నిలదీశారు.

### ఇల్లంటే జీవితకాల కష్టానికి ప్రతిరూపం

'సీఎం ఒకమాట అర్థం చేసుకోవాలి. ఒక పేద, మధ్యతరగతి కుటుంబానికి ఇల్లు అనేది జీవితకాలం వారు చేసిన కష్టానికి ప్రతిరూపం. ఇల్లు అనేది ఒక ఎమోషన్. ఇల్లు అనేది ఆ కుటుంబం కలలుగనే ఒక సౌధం. అది ఒక నాలుగు ఇటుకలు, రెండురాళ్లు పెట్టిన కట్టిన కట్టంకాదు. ఇల్లు జ్ఞాపకాల పొదరిల్లు. అలాంటి జ్ఞాపకాన్ని కూల్చేస్తామంటే ఆ బాధ మీకు తెలియది కావచ్చు రేవంత్‌రెడ్డి. కానీ, మాకు తెలుసు. స్వయంగా కేసీఆర్ కుటుంబం రెండుసార్లు డిస్‌ప్లేస్ అయ్యాం. మా నాయనమ్మ ఊరు పోసాన్‌పల్లి. ఎగువ మానేరు డ్యామ్‌లో 1940లో మునిగిపోతే అక్కడి నుంచి తట్టాబుట్ట పట్టుకొని చింతమడకకు వచ్చింది మా కుటుంబం. మా అమ్మమ్మగారి ఊరు మొన్న మిడ్‌మానేరులో 2014 తర్వాత మా ప్రభుత్వంలో మునిగిపోయింది.మా జ్ఞాపకాలు అందులోనే మునిగిపోయినయ్. ఒకసారి కాదు.. రెండుసార్లు డిస్‌ప్లేస్ అయినం. మాకు ఆ బాధ ఎలా ఉంటుందో తెలుసు. ఒకసారి నిర్వాసితులుగా మారితే ఊరుతో అల్లుకున్న జ్ఞాపకాలు.. ఆ ఇంటితో అలుముకున్న కొన్ని ఆశలు, ఆకాంక్షలు ఎలా ఉంటాయో మాకు తెలుసు.. రేవంత్‌రెడ్డికి తెలియకపోవచ్చు. మీలాగా ఆయాచితంగా.. లక్కీడ్రాలో వచ్చినట్లు దన్‌మని ఊడిపడలేదు. ప్రజలు కష్టపడి కట్టుకున్నారు. ఇవాళ మీరు సీఎంగా ఉన్నారు కావొచ్చు కానీ.. మీ కాంగ్రెస్ ప్రభుత్వమే అన్ని అనుమతులు తీసుకొని కట్టుకున్న ఇండ్లు ఇవీ. 20, 30, 40 ఏళ్ల రెక్కల కష్టంతోని ఇండ్లు. పట్టాలు ఉన్నాయి. రిజిస్ట్రేషన్లు ఉన్నాయి. ఇంటినంబర్లు ఉన్నాయి. కరెంటు బిల్లు ఉన్నయ్. నల్లా బిల్లులు ఉన్నయ్. చట్టరీత్యా అన్నిరకాలుగా న్యాయమైన పూర్తిస్థాయిలో ప్రభుత్వం గుర్తించిన ఇండ్లు' అన్నారు.

### ఆక్రమణదారులై గత కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏం చేశాయి..

'సోషల్ మీడియాలో ప్రచారం చూస్తున్నాం. కాంగ్రెస్ నేత కనుగోలు కొత్త టీం పెట్టారట. వీరంతా ఆక్రమణదారులు. ఎఫ్‌టీఎల్‌లో కట్టారు. బఫర్‌జోన్‌లో కట్టారు. మరి మీ గత కాంగ్రెస్ ప్రభుత్వాలు గుడ్డి గుర్రాల పండ్లు తోమాయా?.. 50 సంవత్సరాల మీ నిర్వాకమే కదా? 50ఏళ్లలో ఏనాడైన పట్టించుకున్నారా? 2016లో మా ప్రభుత్వం వచ్చాక మొదటిసారి హైదరాబాద్‌లో చెరువులు.. వాటి ఎఫ్‌టీఎల్‌లు, బఫర్ జోన్‌లు డ్రా చేస్తూ మొదటిసారి జీవో ఇచ్చిన ప్రభుత్వం మా ప్రభుత్వం. అదివరకు 1956 నుంచి 2016 వరకు సరిగ్గా 60 సంవత్సరాలు. ఒక్కరంటే కాంగ్రెస్, వేరే ప్రభుత్వాలు ఉన్నా కనీసం వాటి బౌండరీలు డ్రా చేసే ప్రయత్నం లేదు. ఎలా పడితే పట్టాలు ఇచ్చారు.. రిజిస్ట్రేషన్లు చేశారు. బఫర్ జోన్లు చూడలేదు.. ఎఫ్‌టీఎల్ చూడలేదు.. పట్టాలు ఇచ్చిపడేశారు. 2024లో వచ్చి మీరంతా ఆక్రమణదారులు.. తప్పు చేశారంటున్నారు. మీకు దమ్ముంటే.. చేతనైనే మొదట పర్మిషన్ ఇచ్చారో వారిపై చర్యలు తీసుకో.ఇవాళ హైకోర్టు కూడా అదే చెప్పింది కదా. ఈ రోజు ఆక్రమణలంటున్నారు కదా.. ఎవరైనాతో నాడు పర్మిషన్ ఇచ్చారో ఆనాడు.. ఎవరైనా అధికారులు.. ప్రభుత్వాలున్నాయో వారిపై చర్యలు తీసుకో. 2016లో వచ్చి జీవో ఇచ్చే వరకు మీ ప్రభుత్వాలు ఎందుకు పట్టించుకోలేదు నేను అడుగుతున్నా. అన్నింటికి మంచి లక్షలాది మంది జీవితాలు అంధకారం చేస్తాననంటే ఊరుకోం. ఒక్కమాట అడుగుతున్నా ముఖ్యమంత్రిని.. మీ ప్రాధాన్యం ఏంటీ అసలు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటవా..? ప్రజలకు ఇచ్చిన మాట ఏందీ? రైతులకు రైతుభరోసా అన్నారు.. రైతుకూలీలకు నెలకు రూ.1000 ఇస్తామన్నారు. ఆటోడ్రైవర్లను బాగా చేసుకుంటాం అన్నారు. మహిళలను కోటీశ్వరులను చేస్తామన్నారు.. నెలకు రూ.2500 ఇస్తానన్నావ్. ఏదీ చేయకపోగా.. వాటికి పైసలు లేవట. చేతులు రావు.. మనసు రాదు. కానీ రూ.1.50లక్షల కోట్లు ఒక మూసీ ప్రాజెక్టుకు వెచ్చిస్తున్నారు' అంటూ ధ్వజమెత్తారు.

# భారతీయ తత్వశాస్త్రంలో అనేక విషయాలు










## పసలేని వారి వాదనలు పట్టించుకోవద్దు వెంకయ్య నాయుడు

గుంటూరు, నీలగిరి వార్త ప్రతినిధి

భారతతత్వ శాస్త్రంలో లౌకిక, అలౌకిక అంశాలు చాలా ఉన్నాయని భారత ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు వ్యాఖ్యానించారు. మన ఉపనిషత్తులలో ఎన్నో మంచి అంశాలు ఉన్నాయని వివరించారు. స్వామి వివేకానంద అమెరికాలో చేసిన ప్రసంగంలోని అంశాలు ఉపనిషత్తుల్లో నుంచి తీసుకున్నవేనని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.గుణం లేని వారు కులం పేరు, మానవత్వం లేని వారు మతం పేరు, పసలేని వారు ప్రాంతం పేరు ఎత్తుతారనే గుర్రం జాషువా మాటలు ఈ సందర్భంగా ప్రస్తావించాలని అన్నారు. చైతన్యం విషయంలో భారత ఉప ఖండం ప్రపంచంలోని చాలా దేశాల కంటే ముందంజలో ఉందని తెలిపారు. కాస్మాలజీ, మెటా ఫిజిక్స్ వంటి శాస్త్రాలు కూడా మన తత్వాల్లో ఉన్నాయని చెప్పారు. ఆచార్య నాగార్జునుడు, ఆది శంకరాచార్యులు తాత్వికతను ప్రముఖంగా చెప్పారని గుర్తుచేశారు. వేమన శతకం చదివితే అద్భుతమైన ప్రాపంచిక చింతన అలవడుతుందని తెలిపారు. ఇటీవలి కాలంలో జిడ్డు కృష్ణమూర్తి, సర్వేపల్లి రాధాకృష్ణన్ తర్వాత భారత తత్వశాస్త్రాన్ని విశ్వవ్యాప్తం చేసిన వారు కొత్త సచ్చిదానంద మూర్తి గురించి వింటున్నామని అన్నారు. ముగ్గురు తెలుగువారు కావటం మన అదృష్టమని చెప్పారు. విజ్ఞానం సముపార్జించాలి.. ఇతరులతో పంచుకోవాలి.. అందులోనే ఆనందం ఉంటుందని చెప్పారు. నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న సవాళ్లు మన తత్వశాస్త్రం పరిష్కారాలను చూపించగలదని అన్నారు. ఈ విషయాన్ని గుర్తించి అన్ని స్థాయిల్లో భారతీయ తత్వచింతనను అలవాటు చేసుకోవాలని సూచించారు.



NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం...

# అసమతుల్యత

‘ఎక్కడమ్మా నువ్వు లేనిది?/ ఏమిటీ నువ్ చేయలేనిదీ?/%ౌ%వ్యవసాయంలో నువు లేకుంటే/ నోటికాడికి కూడే రాదు/ %ౌ%సమాజ గమనం నువు లేకుంటే గతితప్పి, గంగపాలవుతుంది’ అంటారు కవి దేవేంద్ర. భూస్వామ్య సమాజం స్త్రీని సొంత ఆస్తిగా, వంటింటికే పరిమితంజేసి, జీతంలేని పనిమనిషిగా చేస్తే%ౌ% పెట్టుబడిదారీ విధానం స్త్రీ ఉనికినే సరుకుగా మార్చింది. దేశ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం పెరగడంతో పాటు వారి ‘పని-జీవితం’ మధ్య అసమతుల్యత కూడా అంతే వేగంగా పెరుగుతోంది. స్త్రీ పురుషులిద్దరూ ఒకేలాంటి ఉద్యోగం చేస్తున్నా%ౌ% ఇంటా బయటా పురుషుని ఉద్యోగానికి, ప్రమోషన్‌కు వున్న ప్రాధాన్యత స్త్రీకి వుండదు. ‘ఆర్థిక స్వేచ్ఛ, ఆత్మగౌరవం, స్వంత ఆలోచన, స్వయం నిర్ణయ శక్తి, స్త్రీల ప్రగతికి దోహదం చేస్తాయ’ని యునెస్కో-2002లో ప్రచురించిన ‘జెండర్ సెన్సిటివిటీ-ఎ ట్రైనింగ్ మాన్యువల్’ నివేదిస్తోంది. కానీ, ఆచరణలో స్త్రీ జీవితం- శ్రమ మధ్య సమతుల్యతలో తీవ్రమైన అంతరం వుంది. ఈ తరం పురుషులు కొందరు ఇంటిపనిలో భార్యకు కొంత సాయం చేసినా, ముఖ్యమైన నిర్ణయాల్లో పురుషులదే పైచేయి. భార్య సంపాదన మీద నియంత్రణ కూడా పురుషులదే. స్త్రీలను పురుషులతో సమానంగా గుర్తించాలని, మానవ సంబంధాలలో మౌలికమైన మార్పులు రావాలని చెబుతూ%ౌ%‘లింగభేదం లేకుండా కుటుంబ సభ్యుల మధ్య ఇంటి పనిని సక్రమంగా పంచుకోవడంపై దృష్టి పెట్టండి’ అంటారు అక్సోన్ కూల్.



భారత్‌లో ఉద్యోగాలు చేసే మహిళల సంఖ్య పెరుగుతోంది. అయితే, పని ప్రదేశంలో ఎంత ఒత్తిడికి గురవుతున్నా, ఇంటి పనిలో ఎలాంటి మినహాయింపు వుండదు. ‘ఇంటెడు చాకిరి చేస్తూ/ పిల్లపాపలను కని పెంచుతూ/ ఉద్యోగము చేసి సంపాదిస్తూ/ జీతమంతా భర్త చేతిలో గుమ్మరించి/ బస్సు చార్జీలకై భర్త ముందు/ చేయి చాచి అర్థించిన నాడు-/ సిగ్గుతో ముడుచుకున్న చిరునవ్వును నేను’ అంటారు డాక్టర్ వాసా ప్రభావతి. మహిళలు ఉద్యోగం చేయడానికి అంగీకరిస్తున్నప్పటికీ ఇంటి పనిభారం, పిల్లల సంరక్షణ బాధ్యతలను పంచుకోడానికి సగటు భారతీయ కుటుంబాల్లోని పురుషులు సిద్ధపడటంలేదు. ఉద్యోగులైన స్త్రీలు 5.8 గంటల సమయం ఇంటి పని చేయడానికి వెచ్చిస్తుండగా, నిరుద్యోగులైన పురుషులు 3.5 గంటలు, ఉద్యోగులైన పురుషులు 2.7 గంటలు మాత్రమే ఇంటి పని చేస్తున్నారని ‘డేటా పాయింట్’ ప్రచురించింది. దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ 15-59 సంవత్సరాల వయసు గల స్త్రీ పురుషుల్లో 85 శాతం కంటే ఎక్కువ మంది మహిళలు ఇంటి పనుల్లో నిమగ్నమై వుంటున్నారని లెక్కలు చెబుతున్నాయి. ఆడిటింగ్, ఐటీ, మీడియా వంటి రంగాల్లో వున్న మహిళలు వారానికి 55 గంటల కంటే ఎక్కువ సమయం పని చేస్తున్నారు. ఇది వారంలో ఆరు లేదా ఐదు రోజుల పనిని బట్టి ప్రతిరోజూ 9-11 గంటలు పని చేస్తున్నారని అంచనా. సగటు స్త్రీకి శ్రమ-జీవితం మధ్య సమన్వయం కుదరడం లేదు. ‘సమస్యంతా అమ్మను అమ్మలా, మనిషిలా ఎలా చూడాలన్నదే/ నేను అమ్మనో బొమ్మనో కాకుండా/ మనిషిగా ఎలా నిలబడాలన్నదే!!’ అంటారు. సమాజంలో శ్రామిక బానిసయ్యిందో, మనిషిగా ఎందుకు కాకుండా పోయిందోనని ఆవేదన వ్యక్తం చేస్తారు కవయిత్రి శోభారాణి. ఒక సర్వే ప్రకారం%ౌ%స్త్రీలలో 81.2 శాతం మంది వేతనంలేని గృహ సేవలలో నిమగ్నమై వున్నారు. గృహ నిర్వహణ, పిల్లలు, అనారోగ్యం, వృద్ధుల సంరక్షణ కోసం పురుషుల కంటే పదిరెట్లు ఎక్కువ సమయాన్ని వెచ్చిస్తున్నారని ఆ సర్వే తేల్చింది. ‘మహిళలందరూ పని చేస్తారు,

## పెట్రోల్, డీజిల్‌ను జిఎస్‌టిలోకి తేవాలి

### బిజెపియేతర రాష్ట్రాల విముఖత

### మంత్రి హర్దీప్ సింగ్



**న్యూఢిల్లీ :**

పెట్రోల్, డీజిల్ ఇంధనాలను వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) పరిధిలోకి తీసుకురావాలని పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ అన్నారు. అయితే అదనపు వ్యాట్‌ను వదులుకోవడానికి బిజెపియేతర రాష్ట్రాలు సుముఖంగా లేవని పేర్కొన్నారు. దీనిపై ఏకాభిప్రాయం సాధించాల్సిన అవసరం ఉందన్నారు. పూణె ఇంటర్నేషనల్ సెంటర్ 14వ వ్యవస్థాపక దినోత్సవంలో మంత్రి మాట్లాడుతూ.. పెట్రోలు, డీజిల్ జిఎస్‌టి పరిధిలోకి రావాలని తాను చాలా కాలంగా వాదిస్తున్నానని అన్నారు. ఇంధన భద్రతను పెంపొందించడానికి భారత్ వ్యూహాత్మక నిల్వలపై దృష్టి సారిస్తుందన్నారు. దిగుమతి చేసుకున్న ఇంధనంపై అధికంగా ఆధారపడటాన్ని తగ్గించడానికి అన్వేషించాలన్నారు. రాష్ట్రాలకు వాస్తవానికి మద్యం, ఇంధనం ప్రధాన ఆదాయ వనరులుగా ఉండటంతో ఆ రెండింటిని జిఎస్‌టిలోకి చేర్చడానికి అనాసక్తిని చూపుతున్నాయన్నారు. జిఎస్‌టి కౌన్సిల్ సమావేశాల్లోనూ ఇది పలు సార్లు చర్చకు వచ్చిందన్నారు.

## సెప్టెంబర్‌లో రూ.57వేల కోట్ల ఎఫ్‌పిఐలు

**ముంబయి :**

దేశీయ స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులకు విదేశీ ఇన్వెస్టర్లు ఆసక్తి చూపుతున్నారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో ఆచితూచి వ్యవహరించిన విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపర్లు (ఎఫ్‌పిఐ)లు ప్రస్తుతం సెప్టెంబర్‌లో ఇప్పటి వరకు నికరంగా రూ.57,359 కోట్ల ఈక్విటీలను కొనుగోలు చేశారు. తొమ్మిది నెలల్లో ఈ స్థాయిలో పెట్టుబడులు రావడం ఇదే తొలిసారి. 2024 జనవరిలో రూ.25,744 కోట్ల విలువైన ఈక్విటీలను విక్రయించగా.. ఫిబ్రవరిలో రూ.1539 కోట్లు, మార్చిలో రూ.35,098 కోట్లు నికరంగా పెట్టుబడులు నమోదయ్యాయి. ఏప్రిల్‌లో రూ.8,671 కోట్లు, మే నెలలో రూ.25,586 కోట్లు చొప్పున నిధులు తరలిపోయాయి. జూన్‌లో రూ.25,565 కోట్లు, జులైలో రూ.32,359 కోట్లు చొప్పున ఇన్వెస్ట్ చేశారు. ఆగస్టులో రూ.7,322 కోట్ల విలువైన పెట్టుబడులను కుమ్మరించడంతో ఇప్పటి వరకు నికరంగా రూ.1 లక్ష కోట్ల పైనా ఎఫ్‌పిఐలు నమోదయ్యాయి.

# బ్లాక్ టికెట్ల అమ్మకాలు - ప్రముఖ బుక్ మై షో సీఈఓకు సమన్లు

ముంబైలో జరగనున్న ఈ కోల్డ్ ప్లే కచేరీ కోసం టిక్కెట్లను బ్లాక్ మార్కెట్‌లో విక్రయించారనే ఆరోపణలపై ముంబై పోలీసులు శుక్రవారం టిక్కెట్ బుకింగ్ ప్లాట్‌ఫాం బుక్‌మైషో సీఈఓ, సీనియర్ టీమ్ సభ్యుడిని పిలిచినట్లు అధికారులు తెలిపారు. బుక్‌మై షో ను నిర్వహిస్తున్న బిగ్ ట్రీ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సీఈఓ ఆశిష్ హేమ్‌రజనీతో పాటు కంపెనీ టెక్నికల్ హెడ్‌ని కూడా ముంబై పోలీసుల ఆర్థిక నేరాల విభాగం పిలిపించింది. శనివారం అధికారుల ఎదుట హాజరుకావాలని ఆదేశించింది. ముంబయి పోలీస్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ విచారణ ప్రారంభించింది. ఇప్పటికే పలువురు బ్రోకర్లను గుర్తించింది. టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వచ్చిన కొన్ని నిమిషాల్లోనే అమ్ముడయ్యాయి. దీంతో చాలామంది అభిమానులు నిరాశపడ్డారు. ఎనిమిదేళ్ల తర్వాత భారత్‌కు రానున్న బ్రిటీష్ రాక్ బ్యాండ్ ”మ్యూజిక్ ఆఫ్ ది స్పియర్స్ వరల్డ్ 2025” మూడో ప్రదర్శన ఇది.

## న్యాయవాది ఫిర్యాదు మేరకు చర్యలు

బ్రిటీష్ రాక్ బ్యాండ్ సంగీత కచేరీ టిక్కెట్లను బ్లాక్ మార్కెట్‌లో విక్రయించారని ఆరోపించిన న్యాయవాది అమిత్ వ్యాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు %ౌ% పోలీసు చర్యలు తీసుకున్నారు. కోల్డ్ ప్లే, ఎనిమిదేళ్ల తర్వాత భారతదేశానికి వస్తున్న అంతర్జాతీయ బ్యాండ్, దాని ‘మ్యూజిక్ ఆఫ్ ది స్పియర్స్’ వరల్డ్ టూర్‌లో భాగంగా 2025 జనవరి 18, 19 మరియు 21 తేదీల్లో ముంబైలో ప్రదర్శన ఇవ్వనుంది.

## రూ.2,500 టికెట్ ధర రూ.3 లక్షలకు సేల్!

బుక్ మై షో ద్వారా టిక్కెట్ల విక్రయం సెప్టెంబర్ 22 న మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైంది, కానీ కొన్ని సెకన్లలో, సాంకేతిక లోపాలతో టిక్కెట్ బుకింగ్ కష్టతరమైంది. మూడు షోలకు సంబంధించిన అన్ని టిక్కెట్లు అప్పటికే అమ్ముడయ్యాయి. టిక్కెట్ల ధర మొదట రూ.2,500 నుంచి రూ.35,000 వరకు ఉండేది. అయితే, వయాగోగో వంటి ప్లాట్‌ఫారమ్‌లలో మళ్లీ టిక్కెట్లు రూ. 35,000 నుండి రూ. 3 లక్షలకు అంతకంటే ఎక్కువ ధరకు అమ్ముడయ్యాయి.

**వారం ప్రారంభంలో కంపెనీ ప్రకటన..**

ఈ వారం ప్రారంభంలో బుక్ మై షో విడుదల చేసిన ఒక ప్రకటనలో %ౌ%. బుక్ మై షో వయాగోగో, గిగ్స్‌బర్గ్ వంటి టిక్కెట్ల విక్రయం లేదా పున: విక్రయం చేసే ఏ ప్లాట్‌ఫారమ్‌లతో లేదా పున: విక్రయం కోసం వేరే ఎవ్వరితోనూ సంబంధం కలిగి లేదని పేర్కొంది. వేరే ఎవ్వరి మోసాల బారినపడవద్దని ఆన్‌లైన్ టిక్కెట్ అగ్రిగేటర్ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. అనధికారిక మూలాల నుండి కొనుగోలు చేసిన ఏవైనా టిక్కెట్లు వలన వినియోగదారులు ఇబ్బందిపడతారని, అవి నకిలీవిగా మారవచ్చునని ప్లాట్‌ఫారమ్ హెచ్చరించింది. భారతదేశంలో టిక్కెట్లను పెద్దమొత్తంలో కొనడం, తిరిగి అమ్మడం చట్టం ప్రకారం శిక్షార్హమైనది. పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశామని, విచారణలో వారికి పూర్తి సహకారం అందిస్తామని బుక్ మై షో కంపెనీ తెలిపింది.



NEELAGIRI VARTHA TELUGU DAILY
నీలగిరి వార్త
తెలుగు దినపత్రిక

## బిజినెస్..

# తమిళనాడులో టాటా మోటార్స్ భారీ ప్లాంట్

### శంకుస్థాపన చేసిన సిఎం స్టాలిన్

### రూ.9,000 కోట్ల పెట్టుబడులు

**చెన్నయ్ :**

దిగ్గజ ఆటోమొబైల్ కంపెనీ టాటా మోటార్స్ తమిళనాడులో అతిపెద్ద తయారీ ప్లాంట్ నెలకొల్పడానికి ముందుకు వచ్చింది. చెన్నయ్ కి 115 కిలోమీటర్ల దూరంలోని రాణిపేటలో రూ.9000 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు చేస్తోన్న తయారీ కేంద్రానికి శనివారం ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ శంకుస్థాపన చేశారు. ఈ ప్లాంట్‌లో టాటా మోటార్స్, జాగ్వర్ లాండ్ రోహర్ (జెఎల్ఆర్) వాహనాలను తయారు చేయనుంది. ఇక్కడ తయారయ్యే వాహనాలను దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లో విక్రయించనుంది. తమిళనాడు ప్రభుత్వంతో టాటా మోటార్స్ చేసుకున్న ఒప్పందం ప్రకారం.. వచ్చే ఐదేళ్లలో రూ.9,000 కోట్లను పెట్టుబడి పెట్టనుంది. సుమారు 5000 ఉద్యోగాలను కల్పించనుంది. ”ఎలక్ట్రిక్, లగ్జరీ వాహనాలతో సహా తర్వాతి తరం కార్లు, ఎస్‌యువిలను ఇక్కడ




తయారు చేయనున్నాం. తమిళనాడు ప్రగతిశీల విధానాలతో ప్రముఖ పారిశ్రామిక రాష్ట్రంగా ఉంది. అనేక టాటా గ్రూప్ కంపెనీలు ఇక్కడ నుండి విజయవంతంగా పని చేస్తున్నాయి. మహిళా సాధికారతయ కల్పించే దిశగా చర్యలు తీసుకుంటాము. దశలవారీగా ఈ తయారీ కేంద్రం అందుబాటులోకి రానుంది. ఏడాదికి 2.50 లక్షల యూనిట్ల తయారీ సామర్థ్యంలతో దీన్ని ఏర్పాటు చేస్తున్నాము.” అని చంద్ర శేఖరన్ తెలిపారు.

# ఆవేశం క్షణికం, ఆవేదన శాశ్వతం- ఏసీపీ రవి కుమార్..





**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**

మంచిర్యాల జిల్లా మందమర్రి సర్కిల్ పరిధిలోని రౌడీ షీట్, సస్పెక్ట్స్ షీటర్లకు సిఐ శశిధర్ రెడ్డి సోమవారం పోలీస్ స్టేషన్ కేంద్రంగా కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్ నేర చరిత్ర కలిగిన వారితో మాట్లాడుతూ వారి జీవనశైలి, కుటుంబ నేపథ్యం, చదువు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ రవి కుమార్ మాట్లాడుతూ చెడు స్నేహాలు, వ్యసనాలు, ఇజి మని, క్షణిక ఆవేశంతో అత్యధికులు నేరాలకు పలుపడినట్లు గుర్తించామని అన్నారు. నేరాలకు పాల్పడిన వారు నేర ప్రవృత్తిని వీడి సమాజంలో మంచి నడవడికతో ఉండాలని హుందాగా జీవించాలని సూచించారు. తొందరపాటుతో నేరాలు చేసిన నేరస్తుల కుటుంబాలు సమాజంలో ఎన్నో అవమానాలు, ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పిల్లల భవిష్యత్ తల్లిదండ్రుల మీద ఆధారపడి ఉంటుందని అన్నారు. సమాజంలో తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్ కోసం ఎంతో కష్టపడుతున్నారని తద్వారా పిల్లలు ఉన్నత స్థాయికి ఎదుగుతున్నరాని అన్నారు. రౌడీ షీట్ పదం పిల్లల భవిష్యత్ పై ప్రభావం పడుతుందని, పిల్లల భవిష్యత్ తలిదండ్రుల చేతిలోని ఉందని అది మరచిపోవద్దని అన్నారు. ఆవేశం క్షణికం ఆవేదన శాశ్వతంగా ఉంటుందని అన్నారు. పదేళ్ల పాటు ఎలాంటి నేరాలకు పలుపడకుండా నేర ప్రవృత్తిని మార్చుకుంటే రౌడీ షీట్స్ తొలగిస్తాం అని అన్నారు. నేరస్తులో మార్పు తేవలనే లక్ష్యంతో కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతోందని మార్పు రాని పక్షంలో కఠినమైన చర్యలు తీసుకుంటామని అందరూ నిఘా నీడలోనే ఉన్నారని హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐ కాసర్ల శశిధర్ రెడ్డి, మందమర్రి ఎసై రాజశేఖర్, రామకృష్ణ పూర్ ఎసై రాజశేఖర్, ఎస్సై మాజిద్ ఖాన్ పాల్గొన్నారు.

# మందమర్రిలో క్వాటర్స్ కౌన్సిలింగ్..



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**

మందమరి ఏరియ సి.ఈ.ఆర్ క్లబ్ వేదికగా సింగరేణి సోమవారం ఎన్ సి డబ్లు ఉద్యోగులకు కాంపిణి క్వాటర్స్ కౌన్సిలింగ్ నిర్వహించారు. మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియలకు 90 క్వాటర్స్ ప్రకటించగా, 91 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు. సీనియార్టీ ప్రకారం 26 మంది ఎన్.సి.డబ్ల్యూ.ఎ మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియ ఉద్యోగులకు పారదర్శకంగా క్వార్టర్స్ కేటాయించడం జరిగిందని పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యామ్ సుందర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎస్.ఓ.టు జి.ఎం రవీందర్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, డీ.జీ.ఎం ఐ.ఇ.డి రాజన్న, డి.వై.పి.ఎం మైత్రేయ బంధు, రాజలింగు (ఒ.ఎస్) పాల్గొన్నారు.

# పవన్ వ్యాఖ్యలకు వక్ర భాష్యాలా

## మండిపడ్డ సోదరుడు నాగబాబు

**అమరావతి**

తిరుమల లడ్డూ వ్యవహారం నేపథ్యంలో.. సనాతన ధర్మంపై దాడి చేస్తే చూస్తూ ఊరుకునేది లేదంటూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవల హెచ్చరించిన క్రమంలోఆయన సోదరుడు నాగబాబు సమర్థించారు. కొందరు విమర్శలకు దిగిన నేపథ్యంలో పవన్ సోదరుడు నాగబాబు స్పందించారు. హిందువులే హిందువులను అవమానించడం సబబుకాదని ఆయన వ్యాఖ్యానించారు. పవన్ కల్యాణ్ అదే విషయాన్ని ప్రస్తావించారని, పవన్ కల్యాణ్ అసలైన సెక్యులర్ అని సమర్థించారు. పవన్‌ను విమర్శించేవారు సూడో సెక్యులర్స్ అని ఎద్దేవా చేశారు. డిక్లరేషన్ గురించి ఒక్కటే మాట.. అన్నీ మతాలను అందరూ గౌరవించాలని నాగబాబు వ్యాఖ్యానించారు. జాతీయ స్థాయిలో ఖచ్చితంగా హిందూధర్మ పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సోమవారం సోషల్ మీడియా వేదికగా స్పందించారు. సనాతన ధర్మానికి హాని కలిగితే ఎటువంటి పరిస్థితిలోనూ ఊరుకునేది లేదని, ప్రాణాలు ఇచ్చేందుకైనా తాను సిద్ధమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇటీవల హెచ్చరించారు. తిరుమలలో లడ్డూ కల్తీ వ్యవహారంలో వెంకటేశ్వరస్వామికి జరిగిన అపచారానికి క్షమాపణలు కోరుతూ ఆయన 11 రోజుల ప్రాయశ్చిత దీక్షను చేపట్టిన విషయం తెలిసిందే. అందులో భాగంగా మంగళవారం ఇంద్రకీలాద్రిపై దుర్గామల్లేశ్వర దేవస్థానం గుడి మెట్ల మార్గాన్ని నీళ్లు పోసి కడిగి శుభ్రం చేశారు. ఆ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే పవన్ చేసిన ఈ వ్యాఖ్యలే లక్ష్యంగా కొందరు విమర్శలకు దిగుతున్నారు. వారికి సమాధానంగా నాగబాబు ఘాటుగా స్పందించారు.


# దీపావళి బోనస్ 93,750..

ఆదివారం అర్ధ రాత్రి వరకు చర్చలు..

1962లో 3 వందలతో మొదలైన బోనస్..

టి.బి విఠల్ రావ్ కృషితో బోనస్..





భారత బొగ్గు గనీ కార్మికులకు ఈ ఏడాది దీపావళి ( పీ ఎల్ ఆర్) బోనస్ 93750 రూపాయలుగా నిర్ణయం అయింది. ఆదివారం అర్ధ రాత్రి కొత్త ఢిల్లీలో కోల్ ఇండియా యాజమాన్యం, ఐదు జాతీయ కార్మిక సంఘాలు సమావేశమై ఈ మేరకు ప్రకటించాయి. గత ఏడాది 85,500 వేలు చెల్లించగా ఈ ఏడాది 8750 రూపాయలు పెరిగింది. దేశంలోని 2 లక్షల 80 వేల మంది బొగ్గు గని కార్మికులకు ఇది అందనున్నది. ఇందులో అధికంగా ఝూర?ండ్ లోని 85 వేల మందికి మన రాష్ట్రంలోని 42 వేల మంది సింగరేణి కార్మికులు లబ్ది పొందనున్నారు. వీరితో పాటు ఒడిశా, ఛత్తీస్గఢ్, పశ్చిమ బెంగాల్, మధ్య ప్రదేశ్, మహారాష్ట్రలోని తొమ్మిది బొగ్గు గని పరిశ్రమ కార్మికులకు బోనస్ అంధనున్నది. ప్రతి ఏడాది దీపావళి ముందు బోనస్ చెల్లిస్తారు. సమావేశంలో జాతీయ కార్మిక సంఘాలలో ఏ ఐ టీ యు సి, ఐ ఎన్ టి యు సి, బి ఎం స్, సి ఐ టీ యు, హెచ్ ఎం స్ నాయకులు పాల్గొన్నారు. అయితే బోనస్ కార్మికులకు చెల్లించే తెదిని ఇంకా ప్రకటించలేదు.

## దేశంలోని బొగ్గు పరిశ్రమలు


దేశంలోని 9 బొగ్గు పరిశ్రమ కార్మికులు ఈ బోనస్ పొందనున్నారు. కోల్ ఇండియా పరిశ్రమలో సింగరేణి కంపనీ లేకున్నా విది విధానాలు మాత్రం వర్తిస్తాయి. 1 భారత కుకింగ్ కోల్ లిమిటెడ్ .. 2 సెంట్రల్ కోల్ ఫీల్డ్, 3 ఈస్ట్రాన్ కోల్ ఫీల్డ్, 4 వెస్టన్ కోల్ ఫీల్డ్, 5 సౌత్ ఈస్ట్రాన్ కోల్ ఫీల్డ్, 6 నార్తన్ కోల్ ఫీల్డ్, 7 మహానది కోల్ ఫీల్డ్, 8 సింగరేణి కాలరీస్ కంపెనీ, 9 సెంట్రల్ మైన్ ప్లానింగ్ ఇన్స్టిట్యూట్ లోని సిబ్బంది దీపావళి బోనస్ వస్తుంది. దేశంలో మరికొన్ని బొగ్గు పరిశ్రమలు వున్న అవి కోల్ ఇండియా పరిధిలోకి రావు.

## మూడు వందల నుంచి మొదలై..

దీపావళి బోనస్ 1962లో 3 వంద లతో మొదలై నేడు ఈ స్థాయికి పెరిగింది. గత 10 ఎండ్లలో కార్మికులు అందుకున్నా బోనస్, పెరిగినా విధానం ఇలా ఉన్నది. 2014 లో 40 వెలు, 2015లో 40వేల ఐదు వందలు, 2016లో 54 వెలు, 2017లో 57 వేలు, 2018లో 60 వేల ఐదు వందలు, 2019లో 64 వేల 7 వందలు, 2020లో 68 వేల 5 వందలు, 2021లో 72 వేల 5 వందలు, 2022లో 76 వేల 5 వందలు, 2023లో 85 వేలు అందుకున్నారు. ఈ ఏడాది ( 2023-24 ) 93 750 లు నిర్ణయం జరిగింది. గత ఏడాది కంటే 8750 పెరిగింది.

## టి.బి విఠల్ రావు కృషితో బోనస్..

వాస్తవానికి భారత కమ్యూనిస్టు నాయకుడు విఠల్ రావు కృషితో బొగ్గు గని కార్మికులకు దీపావళి బోనస్ హక్కు పుట్టింది. ఉమ్మడి కమ్యూనిస్టు నాయకునిగా ఖమ్మం పార్లమెంట్ స్థానానికి పార్లమెంట్ మెంబర్ గా రెండు సార్లు గెలిచారు. 1962లో ఎం.పి హోదాలో రష్యా పర్యటనకు వెళ్ళారు. అక్కడి కార్మికులు పి ఎల్ ఆర్ బోనస్ తీసుకుంటున్న విషయాన్ని గమనించారు. ఆయన సింగరేణి కార్మిక నాయకుడు కూడా. వెంటనే ఈ హక్కు కోసం మరో కార్మిక నాకుయడు పోస్ట్ ఆఫీస్ కొమురయ్యతో కలిసి సమ్మె చేసి మొదటి సారి ఈ హక్కు సింగరేణిలో సాధించారు. అనంతరం ఆయన 1965లో పార్లమెంట్ లో చట్టం చేపించి దేశ వ్యాప్తంగా కార్మికులకు అమలు చెపించారు. ఇలా వచ్చిందే దీపావళి బోనస్. నిజానికి బొగ్గు పరిశ్రమ లాభాలతో సంబంధం లేకుండా సి ఐ ఎల్ అధికారులు, ఐదు జాతీయ కార్మిక సంఘాలు కలిసి నిర్ణయిస్తాయి. పార్లమెంట్ లో చట్టం చేపించి దేశ వ్యాప్తంగా కార్మికులకు అమలు చెప్పించారు. ఇలా వచ్చిందే దీపావళి బోనస్. నిజానికి బొగ్గు పరిశ్రమ లాభాలతో సంబంధం లేకుండా సి ఐ ఎల్ అధికారులు, ఐదు జాతీయ కార్మిక సంఘాలు కలిసి నిర్ణయిస్తాయి....



పోతుల పరంధాం కుమార్
సీనియర్ జర్నలిస్టు
9705346713

# రాజేష్ మృతికి వినయ్ మోసం, బెదిరింపులే కారణం.

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**

మంచిర్యాల జిల్లా మందమర్రి భగత్ సింగ్ నగర్ నివాసి గని కార్మికుడు. దాసరి నారాయణ రమదేవి దంపతుల కుమారుడు రాజేష్ 32 హైదరాబాద్ కూకట్పల్లి లోని నిజాం చెరువులో దూకి బలవన్మరణానికి పాల్పడిన ఘటన పై కుటుంబ సభ్యులు వారి గృహం వద్ద సోమవారం మీడియాతో మాట్లాడారు. మృతుడు రాజేష్ సతీమణి కుశుమల మాట్లాడుతూ బొంతుల వినయ్ మోసం కారణంగా తన భర్త రాజేష్ చనిపోయారని విలపించింది. ప్రేమ వివాహం చేసుకొని సంతోషంగా జీవిస్తున్న తమ జీవితంలోకి వ్యాపారుల పేరిట ఎస్సై కుమారుడు బొంతుల వినయ్ కుమార్ వచ్చి పది, ఇరవై శాతం వడ్డీలతో అక్రమ డబ్బులు వసూలు చేయడం జరిగింది అని అన్నారు. సుమారు యాభై లక్షల రూపాయలు డబ్బులు మొత్తం ఇచ్చిన ఇంకా 15 లక్షల రూపాయలు రావాలని వేధించడంతో ఏమి చేయలేని పరిస్థితిలో కుశుమల పేరుతో ఉన్న పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం ఉప్పెరా గ్రామాల్లోని యాభై లక్షల విలువ చేసే భూమిని వినయ్ స్నేహితుడు కొత్తపల్లి శ్రీనివాస్ పేరిట రెండు సంవత్సరాలకు అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందని అన్నారు. అగ్రిమెంట్ క్రమంలో ఒప్పందం ప్రకారం తమకు 300000 లక్షల ఇస్తామని చెప్పి యాభై లక్షల విలువ చేసి భూమిని రిజిస్టర్ చేసుకొని డబ్బులు ఇవ్వకుండా మోసం చేసారని అన్నారు. డబ్బులు విషయంలో పలుమార్లు కుశుమల మంచిర్యాలలోని వినయ్ ఇంటికి వెళ్లినట్లు బొంతుల వినయ్, కొత్తపల్లి శ్రీనివాస్ లు ఇతరులు కలిసి బెదిరింపులకు పలుపడినట్లు తెలిపింది. ఆర్థిక ఇబ్బందులోకి తమను నెట్టి రెండు సంవత్సరాల అగ్రిమెంట్ తో భూమిని తీసుకొని డబ్బులు ఇస్తామని ఇవ్వకుండా మోసం చేసి బెదిరింపులకు గురిచేయడంతో మానసికక్షోభకు గుర్తెయం అని అన్నారు. ఆర్థిక బలం, పోలీస్ బలం కలిగిన వినయ్ ను ఎదురుకోలేక రాజేష్ బుధవారం మధ్యాహ్నం సేల్ఫీ వీడియో తీసుకొని పలువురికి పంపించి బుధవారం రాత్రి బలవన్మరణానికి పలుపడినట్లు తెలిపింది. బొంతుల వినయ్, కొత్తపల్లి శ్రీనివాస్ బెదిరింపులకు పాల్పడిన వారి మిత్రులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాని కోరారు. మోసం బెదిరింపులతో అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్న భూమిని రద్దు చేస్తూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి దుద్దిల శ్రీధర్ బాబూ, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఓదెలు ఎమ్మార్వో లు చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు.



# ఓటమి జీర్ణించుకోలేక విమర్శలు- వాసిరెడ్డి సీతారామయ్య

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ : మందమర్రి ఏరియా కె కె 5 గనిపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం గని ఇంచార్జి కంది శ్రీనివాస్ అధ్యక్షతన గేట్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యతిదిగా ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ వాసిరెడ్డి సీతారామయ్య హాజరై కార్మికులతో మాట్లాడారు. 2023-2024 వచ్చిన లాబాలవాట పై కొన్ని కార్మిక సంఘాల నాయకులు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు అని అన్నారు. టి బి జి కె ఎస్ నాయకులు సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఓటమిని తట్టుకోలేక ఎన్నికల్లో గెలిచిన ఏఐటీయూసీ పై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో గుర్తింపు సంఘంగా ఉన్న 10 సంవత్సరాల కాలంలో ఏ నాడు కార్మికుల సమస్యల కోసం పోరాటం చేయకుండా సింగరేణి సంస్థను ఆర్థికంగా నష్టం చేసి ఇప్పుడు మొసలి కన్నీళ్లు కారుస్తున్నారని అన్నారు. కార్మికుల కోసం నిరంతరం శ్రమించే ఏఐటీయూసీ యూనియన్ ని విమర్శలు చేస్తే కార్మిక క్షేత్రంలో శిక్ష తప్పదని హేచ్చరించారు. అదేవిదంగా పి ఎల్ ఆర్ బోనస్ గురించి 29/09/24 తేది నాడు 4 జాతీయ సంఘాలతో ఢిల్లీలో జరిగిన చర్చలలో 93750 రూపాయలు చెల్లించుటకు ఒప్పందం జరిగిందని గత సంవత్సరం కంటే 8,750/- పెరుగుదల అని అన్నారు. త్వరలో జరగనున్న సమావేశాలలో పెర్క్స్ పై ఇన్కమ్ టాక్స్ గురించి చర్చిస్తామని ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని అన్నారు. పలువురు ఉద్యోగులు, కార్మికులు ఏఐటీయూసిలో చేరగా వారికీ సీతారామయ్య కండువాతో ఏఐటీయూసీ యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సెక్రటరీ సోమిశెట్టి రాజేశం, బానోతు నాగేశ్వరావు నాయక్, పి .బాణయ్య, విక్రమ్ సింగ్, వరప్రసాద్, కుమార స్వామి, గాండ్ల సంపత్, మర్రి కుమార్, కె. శ్రీనివాస్, యాదవ్, మేకల సంతు, ప్రేమ్ లాల్, ఎస్ .కొండయ్య, పరిపెల్లి రాజేశం, రాజేశ్వర్ రావు, భూక్యా రాజేందర్, చందు, కాసం సమ్మయ్య, ఉదరి శ్రీకాంత్, భూక్యా తిరుపతి, భగవాన్ రెడ్డి, ఒ. శ్రీకాంత్, నక్క స్వర్ణలత, యు .అనూష, కుంట ప్రవంతి



Printed, Published and Owned by GUNTOJU VISHNUMURTHY, Printed at V.M PRINTERS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md) Dist. Rangareddy Telangana, Published at V.M PUBLCATIONS Plot.no.108, shivashakar colony, kuntloor (vill) Abdullapurmet(md), Dist.Rangareddy, Telangana state pin : 501505. Editor : GUNTOJU VISHNUMURTHY, RNI NO. APTEL/31957/2009, cell no.9676549223

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com
నీలగిరి వార్త
తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
మంగళవారం 01-10-2024




## బదిలీపై వెళ్తున్న శ్రీనివాసరావుకు ఘన సన్మానం



**పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 30.**
ప్రస్తుతం జరుగుతున్న సాధారణ బదిలీలలో భాగంగా పెద్ద దోర్నాల మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ఎం. శ్రీనివాసరావు,ఎర్రగొండపాలెం మండల పరిషత్ కార్యాలయానికి బదిలీపై వెళుతున్న సందర్భంగా,పెద్ద దోర్నాల ఎంపీడీ ఓ.గుమ్మ. పద్మజా,యల్లేష్ వైసిపి నాయకులు, వంటేరు. రమణయ్య,వెంకటరెడ్డి,కాశీ రాములు, వైసీపీ నాయకులు, శాలువలతో, పూల మాలలతో ఘనంగా సోమవారము సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి కార్యకర్తలు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ సెలక్షన్‌కీ సెలెక్ట్ అయ్యిన జిల్లా పరిషత్ విద్యార్థునిలు ద్వారకాతిరుమల



**ఏలూరు జిల్లా నిలగిరి వార్త ప్రతి నిది**
ద్వారకాతిరుమల మండలం లోని తిమ్మాపురం హై స్కూల్ విద్యార్థిని లు ఇటీవల గణపవరం బాలుర హై స్కూల్ నందు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ (యస్ జి ఫ్)నిర్వహించిన సాఫ్ట్ టెన్నిస్ అండర్ 17 బాలికల విభాగంలో స్టేట్ మీట్ సెలక్షన్స్‌లో తిమ్మాపురం జిల్లా పరిషత్ పాఠశాల కు చెందిన తొమ్మిదవ తరగతి విద్యార్థినులు పొనుకు మాటి దివ్య, గిరి రాధిక లు స్థానం సంపాదించారు వీరు నవంబర్ నెల కడప లో జరిగే రాష్ట్రస్థాయి విభాగంలో పోటీపడతారు అని ప్రధానోపాధ్యాయులు కె సూర్యనారాయణ తెలియజేశారు. అలాగే పాఠశాల విద్యార్థులకు చక్కని శిక్షణ ఇచ్చినటువంటి పీడీ గుడి సత్యనారాయణ ని అభినందనందిచారు.అలాగే చక్కని ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకుఉపాధ్యాయసిబ్బందిఇతరసిబ్బందిఅభినందనలు తెలియజేశారు.

## హిందూ రుద్రభూమి పరిరక్షణ మరియు అభివృద్ధికై నిరంతర పోరాటాలకు సిద్ధమవ్వాలి





**ఎమ్మిగనూరు నీలగిరి వార్త (29 సెప్టెంబర్)**
22 కుల సంఘాల ప్రతినిధులతో ఏర్పాటైన ఎమ్మిగనూరు హిందూ రుద్ర స్మశాన వాటిక భూమి పరిరక్షణ కమిటీ నాయకుల సమావేశం ఈరోజు పట్టణంలోని "యాదవ సంఘం ఆఫీస్"నందు తాలూకా యాదవ సంఘం అధ్యక్షుడు మరియు వృత్తిరీత్యా న్యాయవాది అయిన నారాయణ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా యాదవ, వాల్మీకి, నాయి బ్రాహ్మణ, స్వకుల సాలె, శాలివాహన, కురుబ సంఘాల నాయకులైన నారాయణ, మల్లికార్జున హోటల్ మాధవ స్వామి,నారాయణ,బతకన్న, గణేష్, వెంకటేష్,మెకానిక్ బీరప్ప లు మాట్లాడుతూ.. హిందూ రుద్రభూమి పరిరక్షణ మరియు అభివృద్ధికై ప్రతి ఒక్కరూ సంఘటితంగా నిరంతర పోరాటాలకు సిద్ధమవ్వాలని పిలుపునిచ్చారు. గత శతాబ్దాలకు పైగా మా పెద్దల కాలం నాటి నుండి నేటీవరకు కూడా మా అనుభవంలో ఉన్న ఈ స్మశాన స్థలంలో కొంత భాగాన్ని ఇప్పటికే కొందరు కబ్జా చేయగా.. మరికొందరు కబ్జారాయుళ్లు ఇంకొంత స్థలాన్ని ఎలాగైనా కబ్జా చేయా లని ప్రయత్నిస్తూ మాకు అడ్డుపడుతున్నారన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన... ఆ అధికారులు పెడుచెవిన పెడుతూ.. కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే సంబంధిత అధికారులపై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయవలసి వస్తుందని హెచ్చరించారు. అలాగే మా స్మశాన స్థలాన్ని కబ్జా చేయాలని ప్రయత్నించే వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని కూడా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాపిలయ్య, లక్ష్మన్న,లోకేష్ యాదవ్, జగ్గాపురం ఉరుకుందు, నామాల శ్రీరాములు, నాగరాజు,ముని,రామచంద్ర,నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద దోర్నాల్లో చెకుముకి సంబరాలు



**పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 30.**
మండల కేంద్రమైన పెద్ద దోర్నాల్లో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఇండియన్ హై స్కూల్ నందు చెకుముకి సైన్స్ సంబరాలు,పరీక్ష సోమవారము నిర్వహించారు.ఈ పరీక్షకు సంబంధించి న ప్రశ్న పత్రాలను ఇండియన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ షేక్.చిన్న పీరా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఏనుగుల. రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగివున్న సృజనాత్మక శక్తిని వెలికి తీసేందుకు చెకుముకి సైన్సు సంబరాల పరీక్షలు ఉపకరిస్తుందన్నారు. ప్రజల్లోని మూఢనమ్మకాలను పారద్రోలెందుకు జన విజ్ఞాన వేదిక కృషి చేస్తుందన్నారు. ఇండియన్ స్కూల్ కరస్పాండెంట్ ఎం.మల్లికార్జున రావు మాట్లాడుతూ విద్యార్థులలో చెకుముకి సంబరాలు వంటి పరీక్షల్లో పాల్గొనడం వల్ల సైన్సు పట్ల ఆసక్తి కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు దగ్గుల.రవీంద్రారెడ్డి, బోట్టుకు. యల్లా రావు, పాఠశాల ఉపాధ్యాయులు కంచర్ల. రాఘవ, చల్లా.బిందు,అరుణ, మంత్రు నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు ఇండ్ల దరఖాస్తు పత్రాలు ఆవిష్కరిస్తున్న రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి

**జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తాం**

**టీయుడబ్ల్యూజే(ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి**

**జర్నలిస్టు ఇండ్ల స్థలాల దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం**





**నీలగిరి వార్త రంగారెడ్డి :**
జర్నలిస్టుల సంక్షేమమమే ద్యేయంగా టీయుడబ్ల్యూజే(ఐ జెయు) పని చేస్తుందని రాష్ట్ర కార్యదర్శి , రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో సోమవారం టియుడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జర్నలిస్టు ఇంటి స్థలాల దరఖాస్తు పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం గత పది సంవత్సరాలుగా యూనియన్ అనేక పోరాటాలు చేసిందని అన్నారు. ప్రస్తుతం ఇండ్ల స్థలాల కోసం చేపడుతున్నటువంటి విలేకరుల వివరాల సేకరణ అనంతరం నియోజకవర్గాల వారీగా లిస్టులను తయారుచేసి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి అందజేస్తామని స్పష్టం చేశారు. ఆయన నుంచి ప్రభుత్వానికి నివేదిక అందజేసేందుకు రాష్ట్ర యూనియన్ నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు. సంఘాల కతీతంగా నియోజకవర్గంలో పనిచేస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టుల వివరాలను సేకరించాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు అసలు ఎవరు కొసరు ఎవరు అనేది తేల్చాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే అర్హులైన జర్నలిస్టులను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు.
ఇంటి స్థలాలతో పాటు ఆరోగ్య భీమా కల్పన తదితర అంశాలపై పెద్ద ఏత్తున కసరత్తు జరుగుతుందని అన్నారు .త్వరలో జిల్లా కేంద్రంగా రాష్ట్ర స్థాయి పాత్రికేయుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి మన సమస్యలు పరిష్కరించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. ఆత్మీయ సమ్మేళనం విజయ వంతం చేయవలసిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా టియుడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షుడు కటకం సుభాష్జి, కోశాధికారి సంరెడ్డి శశి పాల్ రెడ్డి, జిల్లా మాజీ అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, సోలిపురం రజనీకాంత్ రెడ్డి, వర్ధెల్లి దశరథ, రచ్చ శేఖర్, శ్యాం ప్రసాద్, జంగయ్య, చెప్పల శ్రీనివాస్, మేకల రవీందర్ రెడ్డి, చెరుకు వెంకట్ స్వామి గౌడ్, మధు, రమేష్, శ్రీనివాసరావు, రాజు, మహేష్, మట్ట అశోక్ గౌడ్, రాజేంద్ర నగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దామోదర్ రెడ్డి, సూర్య నారాయణ, ప్రేమ్ ,చందు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు చెంచు గిరిజన కుటుంబాలను ఆదుకోవాలి

**చెంచు గిరిజనుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి**



**పెద్ద దోర్నాల నీలగిరి వార్త సెప్టెంబర్ 30.**
పెద్ద దోర్నాల మండలం చిన్నారుట్ల చెంచు గిరిజనుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి, తాగునీరు, విద్యుత్తు తక్షణమే ప్రభుత్వము ఏర్పాటు చెయ్యాలి జనాభా లెక్కల్లో మమ్ములను ఎక్కించాలి, చెంచుల ఆవేదన చెందుతున్నారని కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు వై.ఆశీర్వాదం అన్నారు.ఈ సందర్భంగా వై. ఆశీర్వాదం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెంచు గిరిజన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, వెంటనే చెంచులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, ఉన్నత అధికారులను కోరారు.ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండల పరిధిలో శ్రీశైలం రహదారి పక్కన ఉన్న చిన్నారుట్ల చెంచుగూడెంలో సుమారు 130 కుటుంబాలు ఎప్పటినుంచో జీవిస్తున్నారు. చెంచుగూడెంలో వీరంతా 1986 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది. కనీసం అప్పుడు కరెంటు లేదు. తరవాత ఆర్డిటి సమస్త కొంతమంది చెంచులకు ఇండ్ల నిర్మాణం చేపట్టారు. సోలార్ లైట్లు ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు.చెంచు గిరిజనులు ఆర్డిటి ద్వారా ఇల్లు నిర్మించుకున్నారని కోపంతో. గతములో ఐటీడీఏ పీవో చెంచు గిరిజన గ్రామాన్ని ఎవరు పట్టించుకోలేదని ఆశీర్వాదం విమర్శించారు. మా గిరిజన సంఘం ఆధ్వర్యంలో చెంచుగూడెం సర్వే చేసి అక్కడ ఉన్న సమస్యలన్నీ, ప్రకాశం జిల్లా కలెక్టర్ కు, మార్కాపురం డిఎఫ్ఓకు, అప్పట్లో ఉన్న పిఓ వారి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది అని తెలిపారు. చెంచుగూడెంలో త్రాగేందుకు నీరు లేకపోవడంతో, శ్రీశైల దేవస్థానం నుండి కొన్ని రోజులు వాటర్ ట్యాంకుల ద్వారా సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు,రాజకీయ నాయకులు, స్పందించి చెంచుల సమస్యలను, వెంటనే పరిష్కరించాలని కొమరం భీమ్ ఆదివాసి గిరిజన సంక్షేమ సంఘం నాయకులు కుడుముల వెంకటేశం, కే.కులమయ్య, బి. గంగన్న, చెంచు గిరిజన యువతి యువకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరారు.

## ప్రజలు నచ్చే , మెచ్చే విధంగా పోలీస్ అధికారులు పని చేయాలి

**ఇసుక,పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాను పాల్పడిన ,మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన, గంజాయి లాంటి మత్తు పదార్థాల జోలికి వెళ్ళిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.**

**మల్టీ జోన్-2, ఐ జి పి వి. సత్యనారాయణ, ఐపీఎస్**





**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**
జిల్లా నందు అకస్మాత్తుగా పర్యటించి వికారాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ నందు నమోదైన కేసులను గురించి, పెండింగ్ ఫైల్స్ గురించి తెల్సుకోవడం జరిగింది. అనంతరం ఐజీపీ జిల్లా పోలీస్ కార్యలయం లోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం లో పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో మల్టీ జోన్-2, ఐ జి పి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర డిజిపి డా.జితేందర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలో పర్యటించి, పోలీస్ అధికారులతో సమావేశం లో పాల్గొనడం జరిగింది. పోలీస్ అధికారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను తెలుసుకొని వాటిని దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని, ప్రజలు మెచ్చే విధంగా, ప్రజలకు నచ్చే విధంగా పనిచేసి పోలీస్ డిపార్ట్మెంట్ కు మంచిపేరు తీసుకొని రావాలని, ఇసుక, పిడిఎస్ బియ్యంలను అక్రమంగా తరలించిన, గంజాయి, మట్కా లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వెంటనే కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలి. అలవాటు ప్రకారం ఇసుక,పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాను అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపైన రికార్డ్స్ నమోదు చేసి వెంటనే సస్పెక్ట్ షీట్స్ తెరవాల్సిందిగా ఐజిపి సూచించండం జరిగింది. జిల్లాలో పోలీస్ అధికారులు ఎన్ఫోర్స్మెంట్ ను పెంచాలని, ఫార్మ్ హౌస్‌లు, రిసార్ట్స్ లలో జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాలలో సిసిటివి లను ఏర్పాటు చేసు కొని అసాంఘిక కార్య కలపాలపైనా నిఘా పెట్టాలని, సస్పెక్ట్స్, రౌడీ షీటర్స్ రోజువారీ కార్యాచరణ పైన పోలీస్ అధికా రులు ఎప్పటి కప్పుడు దృష్టి పెట్టాలని, అవసరం అనుకుంటే వారి రోజువారీ కార్యాచరణను జిడి ఎంట్రీ చేయాలని, జిల్లాలో ఎక్కడ కూడా శాంతి భద్రతలకు విఘాతం కల్గకుండా పోలీస్ అధికారులు అందరూ కూడా కలసి పని చేయాలని, పోలీస్ అధికారులు క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ను పెంపొందించుకొని, నేరస్థులకు శిక్ష పడే విధంగా చేయాలని ఐ జి పి తెలియజేశారు.



అంతే కాకుండా పోలీస్ స్టేషన్ కు వచ్చే మహిళలు, వృద్దులు చిన్న పిల్లలకు సంబంధించిన కేసులలో పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పనిచేయాలని వారికి ఎటువంటి ఇబ్బంది కల్గకుండా చూడాలని పోలీస్ అధికారులకు ఐ జి పి , ఆదేశించడమైనది తెలంగాణ రాష్ట్ర డిజిపి డా.జితేందర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు అసాంఘిక కార్యకలాపను నిరోధించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీస్ అధికారులపైనా కఠినమైన చర్యలు తప్పవని ఈ సంధార్బంగా ఐ జి పి తెలిపినారు.
మర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంతకు ముందు పేకాట కేసులలో నేరస్థులు అయిన రఫీయోద్దీన్ ప్రభాకర్ గుప్తా లకు జిల్లా ఎస్పీ ఆద్వర్యంలో ఐ జి పి కౌన్సిలింగ్ చేయడం జరిగింది. ఐ జి పి ఆదేశాల మేరకు ఇద్దరి పైన సస్పెక్ట్ షీట్ నమోదుచేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి, ఐపీఎస్, అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి, వికారాబాద్,పరిగి,తాండూర్ డిఎస్పి అధికారులు, జిల్లాలోని ఇన్స్పెక్టర్లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు, పోలీస్ స్టేషన్ ల ఎస్‌హెచ్ఓ అధికారులు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## శ్రీకృష్ణవేణి పాఠశాల ఆవరణలో బతుకమ్మ పండుగ సంబరాలు





**జహీరాబాద్ నీలగిరి వార్త 30:**
జహీరాబాద్ పట్టణ పరిధిలోని అల్లిప్పుర్ లోని శ్రీకృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన, బతుకమ్మ పండుగ సంబరాలను పురస్కరించుకొని పాఠశాల అధ్యా పకులు, విద్యార్థినిలు సంప్రదాయ వేషాధారణ ధరించి తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి గౌరమ్మను పెట్టి, భక్తిశ్రద్ధ లతో భక్తి పారవశ్యంతో బతుకమ్మ చుట్టూ తిరుగుతూ ఆడారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల చైర్మన్ వేదిరే అశోక్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ అంటేనే బతుకమ్మ బతుకమ్మ అంటేనే తెలంగాణ అని ప్రకృతిని ఆరాధించడం హిందూ సంప్రదాయం పువ్వులను పూజించే సంప్రదాయం తెలంగాణ వాళ్లదని ఇది సామాజిక ఉత్సవం వృత్తి, వర్గా, కుల, ప్రాంత, మత సంప్రదాయ బేధాలకతీతంగా జరుపుకునే పండుగని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో నిర్వహిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ దినేష్, వైస్ ప్రిన్సిపల్ గాజుల లక్ష్మీ, అధ్యాపకులు విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీలో ఎన్నికైన ఝురసంఘం మోడల్ స్కూల్ విద్యార్థి ఇస్మాయిల్



**జహీరాబాద్ నీలగిరి వార్త 30:**
స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ఉమ్మడి మెదక్ జిల్లా అండర్ 14 అండర్ 17 బాలబాలికల సెలక్షన్స్ సదాశివపేట్ లో నిర్వహించారు. ఇందులో ఝురా సంఘం మండల కేంద్రము నుండి బాల బాలికలు పాల్గొన్నారు. రాష్ట్రస్థాయి కరాట పోటీలో భాగంగా అందులో ఝురసంఘం మోడల్ స్కూల్ విద్యార్థి ఇస్మాయిల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నిక అయ్యాడు. ఈ కరాటే పోటీలు ఎస్ సి ఎఫ్ ప్రధాన కార్యదర్శి అమూల్యమ్మ, పి.డి సతీష్ గౌడ్, చందర్ శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థి విధులకు శిక్షణ ఇచ్చిన జే కే ఏ సీనియర్ మాస్టర్ సిద్దు స్వామి ని అభినందించారు. రాష్ట్ర స్థాయి కరాటే పోటీ ఎన్నిక కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా బాల బాలికలు విద్యార్థులు శిక్షణ ఇచ్చిన అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారిని సత్కరించిన రాచకొండ కమిషనర్



**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి**

రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో సీసీఎస్ విభాగంలో సబ్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తూ ఈ రోజు పదవీ విరమణ పొందిన శ్రీ ఏ. బధ్యాకు సీపీ శ్రీ సుధీర్ బాబు ఐపీఎసు తన కార్యాలయంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఇన్ని రోజులు పోలీసుశాఖలో సమర్థ వంతంగా క్రమశిక్షణతో పనిచేసి సేవలు అందించినందుకు అభినందించారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని, ఆరోగ్యం పట్ల అధిక శ్రద్ధ చూపాలని, పెన్షన్ మరియు ఇతర ఆర్థిక అంశాల పట్ల క్రమశిక్షణ పాటించాలని సూచించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో శ్రీమతి పి.ఇందిర, డీసీపీ అడ్మిన్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సీహెచ్ భద్రా రెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రేపు కేశంపేట్ మండలానికి ఎం ఎల్ ఏ శంకర్ అన్న రాక

**షాద్ నగర్ నీలగిరి వార్త**



కేశంపేట మండల కేంద్రంలోని తొమ్మిది రేకుల గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ కిషన్ ప్రభు గీతా పారాయణం,మరియు ఆరాధన కార్యక్రమంలో ఉదయం 10.00 గంటలకు మన షాద్ నగర్ ఎమ్మెల్యే శ్రీ విర్లపల్లి శంకర్ గారు పాల్గొంటున్నారు.కావున కార్యక్రమానికి కేశంపేట మండల కాంగ్రెస్ నాయకులు మరియు మాజీ ఎంపీటీసీ లు, మాజీ సర్పంచులు వివిధ గ్రామాల యువజన మరియు మహిళా నాయ కులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నాము. గూడా వీరేశం,కేశంపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు.

## తిరుమలలో లడ్డు అపవిత్రతను నిరసిస్తూ విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో భారీగా ధర్నా, నిరసనలు

**నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:సెప్టెంబర్ 30:**





మెదక్ జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తా వద్ద విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు అపవిత్రత ఘటన హిందువుల మనోభావాలను గాయపరిచిం దని విశ్వహిందూ పరిషత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.లడ్డు తయారీలో గొడ్డు కొవ్వు,పంది కొవ్వు,చేపల మాంసము, వంటి వ్యర్థాలను ఉపయోగిం చడం తిరుమల తిరుపతికి తీవ్రమైన పాపం తలపెట్టారని విశ్వ హిందు సంఘ నాయకు లు ఆగ్రహం వ్యక్తం చేశారు. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం రోజున రాందాస్ చౌరస్తా వద్ద భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పబ్బ సత్యనారాయణ,విభాగ్ సంఘటన కార్యదర్శి పుట్టి మల్లేశం నిరసన ప్రదర్శనలో మాట్లాడుతూ తిరుమల తిరుపతిలో చేసిన మహా పాపాన్ని సిట్టింగ్ హైకోర్టు జడ్జితో విచారణ జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాల ని డిమాండ్ చేశారు.అనంత రం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు వినతిపత్రం సమర్పించారు. అదేవిధంగా ప్రధాన కూడళ్ళు, శివాజీ విగ్రహం వద్ద చౌరస్తా లలో ప్లకార్డులతో శాంతియుత నిరసన తెలిపారు.శ్రీవెంకటే శ్వర స్వామీభక్తులు,హిందూ బంధువులు భారీగా హాజరై నిరసన కార్యక్రమాలలో పాల్గొన్నారు.దేవాలయాలలో అన్యమత ఉద్యోగస్తులను వెంటనే తొలగించాలని, అన్యాక్రాంతమైన దేవాలయా ల భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాల ని,హిందూ దేవాలయాలపై ప్రభుత్వ పెత్తనం తొలగించాల ని డిమాండ్ చేశారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖను రద్దుచేయాలని,పూజ్య పీఠాధి పతులు, స్వామీజీలు ధార్మిక సామాజిక పెద్దల నేతృత్వంలో ధార్మిక పరిషత్ ఏర్పాటు చేసి దేవాలయాల నిర్వహణ కొనసాగించాలన్నా రు.దేవాలయంలో ఉపయోగి స్తున్న పూజ,ప్రసాద సామాగ్రిపై తెలంగాణ ప్రభుత్వం అత్యున్నత స్థాయి సమీక్ష నిర్వహించాలని, దేవా దాయ శాఖను రద్దు చేయాలని కోరారు.అన్యాక్రాంతమైన దేవాలయ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని దేవాలయాల పరిసరా ల్లోని వాణిజ్యసముదాయాల్లో హిందువులు మాత్రమే ఉండేలా చర్యలు చేపట్టాలని విశ్వహిందూ పరిషత్ నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్కాజిగిరి సత్యనారాయణ, జిల్లా సహాయకార్యదర్శి చిన్న రామచంద్రం,పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల అరవింద్ గౌడ్,మెదక్ బిజెపి జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్,మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, అశోక్ ఎమ్ ఎల్ ఎన్ రెడ్డి, కాశీనాథ్,సతీష్,అశోక్,ఈర్ల రంజిత్ రెడ్డి,నీల శ్యామ్,సోమ సురేష్,ఎర్ర ముత్యాలు,అనిత, లక్ష్మి,శారద,విమల,శ్రీనివాస్, కృష్ణ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన సదస్సు



**జహీరాబాద్ నీలగిరి వార్త 30:**

సంగారెడ్డి జిల్లా సోమవారం నాడు నిర్వహించిన జిల్లా కేంద్రంలో సమాచార హక్కు చట్టం ఆక్టివిస్ట్ సొసైటీ ఆధ్వ ర్యంలో సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో భాగంగా ముఖ్య అతిథిగా ఝురాసంగం గ్రామ నివాసి ఆర్టీఐ ఆక్టివిస్ట్ సొసైటీ రాష్ట ప్రధాన కార్యదర్శి చాకలి శివకుమార్ అతిధులుగా హాజరై ఆర్టీఐ చట్టం పై సభ్యులకు అవగాహన కల్పించ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా ప్రతి కార్యకర్త సమాచారాన్ని పొందే హక్కు చట్టం లో ఉంది అని తెలియజేశారు.చట్టం పరంగా సమాచారాన్ని కోరే సామాజిక కార్యకర్తలపై దాడులు, అక్రమ కేసులు పెడితే సహించేది లేదని అన్నారు. జిల్లా కమిటీ అవినీతిపై పోరా డాలని రాష్ట్ర కమిటీ అన్ని విధాలుగా అండగా ఉంటుంది అని అన్నారు. అనంతరం ఆర్టీఐ ఆక్టివిస్ట్ సొసైటీ సభ్యులకు నియామక పాత్రలు మరియు ఐడెంటి కార్డ్ లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షునిగా వట్పల్లి మండల కేంద్రానికి చెందిన శివశంకర్ జిల్లా అధ్యక్షులు గా నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపా ధ్యక్షుడు కిష్ట రెడ్డి,ప్రధాన కార్యదర్శి శివకుమార్,కార్యదర్శి నరేష్ , ట్రెజరరీ ఖాజా మైనోద్దీన్,రాష్ట్ర సభ్యులు భారత్ కుమార్. జిల్లా ఉప అధ్యక్షులు నవీన్,చంద్రకాంత్, సదా శివపేట మండల కార్యకర్తలు మధుసూదన్, అహ్మద్, షహీద్, వివిధ మండలకు చెందిన కార్యకర్తలు క్రిష్ణ,రాజా రెడ్డి, క్రిష్ణ, అమెర్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై గ్రీవెన్స్‌లో అధికారులకు వినతి పత్రం

**తిరుమలాయపాలెం/ సెప్టెంబర్30/ నీలగిరివార్త:**



తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్‌లో బహుజన సమాజ్ పార్టీ పాలేరు అసెంబ్లీ అధ్యక్షుడు మట్టే నాగేశ్వరరావు, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కొమ్ము పూలే ఆధ్వర్యంలో కేజీబీవీ విద్యాలయంలో సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సోమవారం వినతిపత్రం అందించారు. అందులో ముఖ్యంగా ఊరు చివరలో పాఠశాల ఉండటం పాఠశాల చుట్టూ ప్రహరీ గోడ ఉన్నప్పటికీ ఎత్తు తక్కువ ఉండటం వలన విద్యార్థినిలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, కోతల బెడద ఎక్కువగా ఉండటం వలన పలుమార్లు విద్యార్థులను కోతులు గాయపరిచిన సందర్భాలు ఉన్నాయి కావున ప్రహరీ గోడ ఎత్తును పెంచి దానిపై సోలార్ ఫినిషింగ్ వేయడం ద్వారా విద్యార్థులకు రక్షణ ఉంటుందని విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా టాయిలెట్స్ లేవని అలాగే విద్యార్థుల కోసం వస్తున్న పేరెంట్స్ వేచి ఉంటానికి ఎలాంటి వసతి లేకపో వడం వల్ల వారు ఎండలో నిరీక్షించవలసిన పరిస్థితి వస్తుం దని వారికి వెయిటింగ్ కోసం పాఠశాల వెలుపల సౌకర్యం కల్పించి సమస్య వెంటనే పరిష్కారం చేయాలని అధికారు లను కోరారు. స్పందించిన అధికారులు పైఅధికారులకు సమాచారం ఇచ్చి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో నేలమర్రిరమేష్ పాల్గొన్నారు.

## పగిళ్ల మహేశ్వరి కుటుంబానికి 5000/ రూపాయలు సహాయం

### ఆర్మీ జవాన్ అమరబోయిన లింగరాజు యాదవ్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 30**

మునగాల:ఇటీవల గణపవరం గ్రామానికి చెందిన తల్లిదండ్రులు లేని రజక కులానికి చెందిన పగిళ్ల మహేశ్వరి మునగాల మోడల్ స్కూల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్ చదువుతూ అనారోగ్యంతో మృతి చెందింది మహేశ్వరిది చాలా నిరుపేద కుటుంబం తమ్ముడు గణపవరం హైస్కూల్లో చదువు తున్నాడు నాయనమ్మ వయోభారంతో ఉండడంతో పగిళ్ల సాయి భార్గవ్ జీవితం ప్రశ్నార్థకంగా మారింది ఇట్టి విషయాన్ని తెలుసుకుని గణపవరం గ్రామానికి చెందిన జమ్మూ కాశ్మీర్ లోని పాకిస్తాన్ బోర్డర్ ఉరి సెక్టార్ లో పనిచేస్తున్న ఆర్మీ జవాన్ అమరబోయిన లింగరాజు యాదవ్ ఆ కుటుంబాన్ని పరామర్శించి మండల బిజెపి అధ్యక్షుడు భద్రం రాజ్ కృష్ణ ప్రసాద్ బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ చేతుల మీ దుగా సోమవారం నాడు ఆ కుటుంబానికి 5000 రూపా యలు అందజేసి మాట్లాడుతూ పచ్చిపాల రామకృష్ణ యాదవ్ సద్ద కోటి వీరయ్య ఆ కుటుంబానికి అండగా ఉన్నందుకు అభినందించి మాట్లాడుతూ భవిష్యత్తులో భరోసాగా ఉంటానని అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నేను కూడా తల్లిదండ్రులు లేని అనాధనినని కానీ నా పెదనాన్న పెద్దమ్మలు అమరబోయిన వెంకట్ నారాయణ మల్లమ్మలు చారదీస్తే వారిదగ్గర ఉండి కష్టపడి చదివి ఆర్మీలో ఉద్యోగం సంపాదించానని అన్నారు పేదల కష్టాలు తనకు తెలుసునని దేశ రక్షణతో పాటు ప్రజాసేవలో ముందుం టానని ఆర్మీ జవాన్ లింగరాజు యాదవ్, విలేకరులకు తెలిపారు,ఈసందర్భంగా సహాయం ఫౌండేషన్ చైర్మన్ బీసీ విద్యార్థి సంఘం జాతీయప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ సద్ద కోటి వీరయ్య మాట్లాడుతూ, ఆర్మీ జవాన్ లింగరాజు యాదవ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఆ కుటుంబం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజ్ వాణి శ్రీకాంత్ రాజు గారికి గ్రామంలో ఉద్యోగస్తులు ఎన్నారైలు యువత బయటి ప్రాం తాల వారు కూడా సహాయం చేయడం వలన ఆ పాప కు టుంబానికి 1,35,000 బియ్యం సమకూరాయని ఆ డబ్బులను గ్రామ పెద్దల సమక్షంలో ఆ కుటుంబం పేరిట ఫిక్స్ లు డిపాజిట్ చేస్తామన్నారు సహకరించిన దాతలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు ఆ కుటుంబనికి సహాయం అందించే విషయంలో పాత్రికేయ మిత్రులు వివిధ కథనాలు ప్రచురించడం ద్వారా ఇంతటి సహాయం అందిందని వారికి పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ప్రతి గ్రామంలో అన్ని కులాలలో పేదవారు అనాధలు ఉన్నారని వారిని ముందే గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామీణ ప్రాంతాలలో ఆ కుటుంబాల పట్ల గ్రామస్తులు పెద్ద మనసు చేసుకొని సహాయం చేయాలని వేడుకున్నారు ప్రతి గ్రామంలో చైతన్యం వచ్చి సహాయం చేస్తే ఇలాంటి ఘటనలు పునరావృతం కావని ఆయన అన్నారు మనం జన్మిం చినప్పుడు తీసుకుని వచ్చేది ఏమీ లేదని మరణించేటప్పుడు తీసుకొని పోయేది ఏమీ లేదని అనివార్యముగు ఈ విషయం నందు ప్రతి ఒక్కరు పదిమందికి సహాయం చేసి బతకాలని పిలుపునిచ్చారు ఏ కుటుంబానికి ఏ కష్టం వచ్చినా ఆరాధ్య ఫౌండేషన్ సహాయం ఫౌండేషన్ అండగా ఉంటామన్నారు బీసీ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెవిరాల సీతారామయ్య, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలంపల్లి సుధాకర్ గౌడ్ సహకారం మరువ లేనిది అన్నారు,ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నెమ్మది దేవయ్య గోపి గౌడ్ మహేష్ యాదవ్ చెవిరాల పోతులూరి చారి మణికంఠ ఆంజనేయులు వినోద్ నరేష్ శీను చందర్రావు లింగరాజు రామకృష్ణ తదితరు యువకులు పాల్గొన్నారు.



## లతాస్ బ్యూటీ హబ్ ఆధ్వర్యంలో మెహెంది కాంపిటేషన్



**జహీరాబాద్ నీలగిరి వార్త 30:**
జహీరాబాద్ పట్టణ పరిధిలో గల దత్తగిరి కాలనీలో నిర్వహించిన లతాస్ బ్యూటీ హబ్ ఆధ్వర్యంలో మెహందీ కాంపిటీషన్ నిర్వహించారు. మెహిందీ కాంపిటీషన్ లతాస్ బ్యూటీ హబ్ వారు నిర్వహించారు. యువతలోని టాలెంట్ వెలికితీయడానికి లతాస్ బ్యూటీ హబ్ వారు నిర్వహించే కార్యక్రమాల్లో మెహేంది కాంపిటీషన్ లో భాగంగా ఆదివారం జరిగిన కాంపిటీషన్లో సద్దాం మొదటి స్థానం, మా ఇన్ ఫాతిమా రెండో స్థానం లో నిలిచారు. మొదటి స్థానంలో నిలుచున్న వారికి పదివేల రూపాయల బహు మతి, రెండో బహుమతి 5000 రూపాయల బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమా నికి విజయలక్ష్మి, జీవ, రషీద్, అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లతాస్ బ్యూటీ హబ్ టీమ్ మెంబర్స్ నికిత, ప్రతిష్ట, అమ్ములు, స్వాతి, లతాస్ బ్యూటీ హబ్ ఫౌండర్ లతా రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టి.పి.టి.ఎఫ్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారికి సన్మానం



**జహీరాబాద్ నీలగిరి వార్త 30:**
కోహిర్ మండల విద్యాధికారిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎండి.జాకీర్ హుస్సేన్ ను టి పి టి ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మండలంలోని విద్యా వ్యవస్థను పటిష్టం చేయుటకు తమ వంతు సహకారం ఉంటుందని టి పి టి ఎఫ్ శ్రేణులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యా య ఉద్యమ నాయకులు రాంచందర్ భీంవంశీ, మేకల శ్రీనివాస్, జీన్ రాజ్, అధ్యక్షులు సురేష్, ప్రధాన కార్యదర్శి సురేందర్, మండల బాధ్యులు యస్ అశోక్ కుమార్, డాక్టర్ వసంత్ రాజ్, పద్మయ్య, ప్రసాద్ రావు, రాకేష్, ఇఫ్తె కర్ అలీ, చంద్రశేఖర్, ముజీబ్, కె.అండాలు, మృదుల, నిర్మల, సుల్తాన. తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## న్యాయవాదుల సమస్యలు పరిష్కరించాలని నిరసన

### బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాష్ట్రవ్యాప్తంగా అడ్వకేట్ ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫెడరేషన్ అఫ్ బార్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం వేములవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ప్రధాన ద్వారం ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం టెన్యూర్ పిపి నియామకం 41(ఎ) సిఆర్పిసి 35 బిఎన్ఎస్ఎస్ సిఆర్పిసి అమెండ్మెంట్ తదితర అంశాలను వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ కేశన్న గారి గోపికృష్ణ కిషోర్ రావు రేగుల దేవేందర్ నక్క దివాకర్ జంగం అంజయ్య పర్లపెల్లి అంజయ్య గడ్డం సత్యనారాయణరెడ్డి సంటి సుజీవన్ పారువెల్ల శ్రీనివాస్ పంపరి శంకరయ్య నేదూరి అభిలాష్ జెట్టి శేఖర్ గుజ్జె మనోహర్ రేగుల రాజ్ కుమార్ బొజ్జ నరేష్ మారుమొకం అనిల్ కుమార్ కనికరపు శ్రీనివాస్ దొబ్బల ప్రవీణ్ మహేష్ మహిళా న్యాయవాదులు జక్కుల పద్మ నయీమా నాసారి ఉన్నారు.

# దేవరకొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా పగిడిమర్రి రఘురాములు

### ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేసిన పగిడిమర్రి రఘురాములు



**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పగిడిమర్రి రఘురాములకు దేవరకొండ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్గా నియామకం చేసినట్లు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా పగిడిమర్రి రఘురాములు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యేకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రఘు రాములు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. పద్మశాలి సంఘానికి ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ పెద్ద రామాలయం ధర్మకర్తగా కొనసాగుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నిక పట్ల దేవరకొండ పట్టణ పద్మశాలి సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సూర్యాపేటలో ఎటువంటి కూల్చివేతలు వుండవు

### కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం
### పేదల ఇళ్లను కూల్చబోము
### బిఆర్ ఎస్ నాయకులు ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నారు



**నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-**

సూర్యాపేట జిల్లా కేంద్రం లో ఎటువంటి కూల్చివేత లు వుండవని, ప్రజలు భయపడవలసిన అవసరం లేదని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. సోమవారం నాడు ఆయన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, పేదల ఇళ్లు కూల్చివేత జరగదని అన్నారు. సూర్యాపేట కు హైడ్రాతో సంబంధం లేదని, హైడ్రా కేవలం ఒఆర్ ఆర్ లోపల మాత్రమే పనిచేస్తుందని అన్నారు. జిల్లా లతో హైడ్రాకు సంబంధం లేదని, సూర్యాపేటలో ఎఫ్టి ఎల్, బఫర్ జోన్ల సర్వే చేయమని ప్రభుత్వం నుండి ఆదేశాలు లేవని అన్నారు. బిఆర్ ఎస్ నాయకులు కావాలని ప్రజలను తప్పుదోవ పట్టించి, భయానికి గురిచేస్తున్నారని, పేదలు భయపడవలసిన అవసరం లేదని, వారికి కాంగ్రెస్ పార్టీ అండగా వుంటుందని చెప్పారు. భవిష్యత్తులో హైదరాబాదులో వరదలు వచ్చినప్పుడు కాలనీలు మునిగిపోకుండా వుండడానికి హైడ్రా చెరువుల పరిరక్షణ కార్యక్రమం చేపట్టిందని అన్నారు. సూర్యాపేట లో పేదల ఇళ్ల కూల్చివేతలు వుండవని, సద్దల చెరువు, పుల్లారెడ్డి చెరువు లకు ఇప్పటికే చెరువు కట్టల నిర్మాణం జరిగిందని, చెరువు కట్టల బయట జరిగిన నిర్మాణాలు కూల్చడం జరగదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల సంక్షేమం కోసం పని చేస్తున్నారని, సూర్యాపేటలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రేషన్ కార్డు ల మంజూరు చేస్తామని చెప్పారు. మూసి నది పరివాహక ప్రాంతంలో ఇళ్లు కోల్పోయిన వారికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం డబల్ బెడ్రూం ఇండ్లు ఇస్తుందని అన్నారు. సూర్యాపేట ఏరియా ఆసుపత్రిని 1000 పడకల ఆసుపత్రి గా మారుస్తామని అన్నారు. సూర్యాపేట లో అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, రోడ్ల నిర్మాణం చేస్తామని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన తరువాత సద్దల చెరువు సుందరీకరణ, పార్క్ ల నిర్మాణం కోసం పది కోట్ల రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. ఉర్లుగొండ దేవాలయ అభివృద్ధి కోసం 3 కోట్ల రూపాయలు, పిల్లలమర్రి శివాలయం అభివృద్ధి కోసం రెండున్నర కోట్ల రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ లు షఫి వుల్లా, వెలుగు వెంకన్న, నామా అరుణ, పార్టీ నాయకులు గట్టు శ్రీనివాస్, ముదిరెడ్డి రమాణా రెడ్డి, జ్యోతి కరుణాకర్, నిమ్మల వెంకన్న, డాక్టర్ వూర రామ్మూర్తి, బైరబోయిన శ్రీనివాస్, దొంతిరెడ్డి సైదిరెడ్డి, వల్దాసు దేవేందర్ , ధర్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మా ఎన్నికకు సహకరించిన పెద్దలు జానారెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలకు ప్రత్యేక కృతజ్ఞతలు: నాయిని జమున మాధవరెడ్డి.



**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా నాపై నమ్మకం వుంచి నా ఎన్నికకు సహకరిం చిన పెద్దలు మాజీ మంత్రులు కుందూరు జానారెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్గొండ పార్లమెంటు సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్, నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు. మార్కెట్ చైర్మన్గా నియమాకం కాబడిన నాయిని జమున మాధవ రెడ్డి తెలియజేశారు.

అంతే కాకుండా నేను దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమాకం కాబడినట్లు ప్రకటన వచ్చిన వెంటనే మాకు కృతజ్ఞతలు తెలిపిన మా అభిమానులు, మా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, మార్కెట్ కమిటీ పరిధిలోని దేవరకొండ, కొండమల్లేపల్లి, గుర్రంపూర్, పెద్దఅడిసర్లపల్లి, నేరేడుగోమ్ము, చందంపేట, దిండి మండలాల ప్రజలకు, రైతులకు, బంధువులకు ప్రత్యేక ధన్యవాదాలు పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. తాను రాజకీయాల్లోకి వచ్చినప్పటినుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పనిచేసినందుకు పార్టీలో సముచిత న్యాయస్థానం కల్పించడం జరిగింది తెలిపారు.

# బిజెపి సభ్యత్వ నమోదు నియోజకవర్గంలో వేగవంతం చేయాలి

### దేశం కోసం ధర్మం కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ
### మోడీ నాయకత్వాన్ని బలపరచడానికై సభ్యత్వ నమోదు
### రాష్ట్ర అధికా రాష్ట్ర అధికార ప్రతినిధి నల్గొండ జిల్లా
### సభ్యత ప్రముఖ తూల వీరేందర్ గౌడ్




**దేవరకొండ నీలగిరి వార్త**

భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు నియోజకవర్గంలో వేగవంతంగా నిర్వహించాలని నల్గొండ జిల్లాలోని దేవరకొండ నియోజకవర్గం అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసిన నియోజకవర్గంగా రాణించాలని రాష్ట్ర అధికార ప్రతినిధి నల్గొండ జిల్లా సభ్యత ప్రముఖ స్థూల వీరేందర్ గౌడ్ అన్నారు. భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ ఆధ్వర్యంలో అసెంబ్లీ సమావేశం దేవరకొండ నియోజకవర్గం సోమవారం కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లగొండ జిల్లా సభ్యత్వ ప్రముక్ తుల వీరేందర్ గౌడ్ విచ్చేసినారు ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ భరతమాత సేవలో దేశం కోసం ధర్మం కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో నైతిక మద్దతు అందజేసే విధంగా ప్రతి కార్యకర్త ఒక సైనికులుగా పనిచేసే విధంగా ముందుకు పోవాలని దేవరకొండ నియోజకవర్గం లో అత్యధికంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించాలని కార్యకర్తలను కోరారు ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వ కల పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు వానం నరేందర్ రెడ్డి ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేతల వెంకటేష్ గారు బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతెం కరుణాకర్, మండల అధ్యక్షులు పబ్బు సైదులు సాంబశివ గౌడ్ సభ్యత్వ కన్వీనర్లు పాల్గొన్నారు.

# ఘనంగా పదవీ విరమణ సభ

### ఉద్యోగ విరమణ పొందిన విక్టరీ జాబ్
### ఘనంగా సన్మానించిన ఇన్చార్జి ఎంపీడీవో నీలిమ



**దేవరకొండ నీలగిరి వార్త**

ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించడంతోపాటు ప్రజలకు సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన ప్రతి ఉద్యోగి ప్రజల గుండెల్లో నిలిచిపోతారని దేవరకొండ ఇన్చార్జి ఎంపీడీవో నీలిమ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన పదవీ విరమణ సన్మాన సభ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఇన్చార్జి ఎంపీడీవో నీలిమా , ఆఫీస్ స్టాఫ్, డిండి సూపరిండెంట్ డానియల్, వారి కుటుంబ సభ్యులు పంచాయతీ కార్యదర్శులు ఈజిఎస్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు .

# రంగు రంగుల పూల లాగానే మనం కూడా కుల మతాలకు అతీతంగా కలిసీ మెలిసి నడవాలి: ఎమ్మెల్యే బిఎల్ఆర్

**నీలగిరివార్త /సెప్టెంబర్ 30/నల్గొండ జిల్లా ప్రతినిధి :శంకర్**




మిర్యాలగూడ పట్టణంలోని చైతన్య నగర్ నందు ఆదిత్య టెక్నో స్కూల్ వారు నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బతుకమ్మ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు అనంతరం విద్యార్థులతో కలసి బతుకమ్మ ఆడారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బతుకమ్మ మన తెలంగాణ రాష్ట్ర పండుగ..బతుకమ్మ తెలంగాణ రాష్ట్ర సంప్రదాయ పండుగ... మన ఇంటి ఆడపడుచుల పండుగ బతుకమ్మ.. ఇలాంటి గొప్ప పండుగను రెండు రోజుల ముందుగానే ఇలా విద్యార్థులతో కలసి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు.బతుకమ్మలో ఎలాగైతే రంగు రంగుల, రకరకాల పూవులతో అలంకరిస్తారో అలాగే మనం అందరం కుల, మత, వర్గ విబేధాలు లేకుండా కలసి మెలసి ఉండాలని అన్నారు. అలాంటి సంప్రదాయ పండుగలను నిర్వహిస్తూ విద్యార్థులకు మన సంప్రదాయాలను తెలియజేస్తున్నా ఆదిత్య స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో బతుకమ్మ సంబరాలు






**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో సోమవారం బతుకమ్మ సంబరాలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా చిన్నారులు పూలతో పేర్చిన బతుకమ్మలను తీసుకువచ్చి బతుకమ్మ ఆడి పాడారు. ఈ సందర్భంగా పాఠ శాల కరస్పాండ్ రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సం స్కృతిని ప్రతిబించేదే బతుకమ్మ అని అన్నారు చిన్నారులకు పండగల సాంప్రదాయాలను ప్రాముఖ్యతను వివరించి ఉపాధ్యాయుని సైతం బతుకమ్మలు వాడారు ఆధ్యాంతం పాఠశాలలో చిన్నారులు ముస్తాబై వచ్చి చిట్టి పొట్టి చేతులతో బతుకమ్మలను తీర్చి బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలంటూ పాటలు పాడుతూ సందడి చేశారు .ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అన్వర్ హుస్సేన్, ప్రిన్సిపాల్ నవీన్ గౌడ్ ,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండలో అద్భుతమైన ఆకాశ దృశ్యం

### చూపరులను ఆకట్టుకున్న యూనుస్ ఫర్హాన్ ఫోటో
### మేఘాల్లో అద్భుత చిత్రం
### సాయంకాలం నల్లగొండలో దర్శనం.. యూనుస్ ఫర్హాన్ కెమెరాకు చిక్కిన చిత్రం




**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ చారిత్రక కారుడు యూనుస్ ఫర్హాన్ మేఘాల చిత్ర సందేశాన్ని మరో మారు రుజువు చేశారు. మేఘాలపై ఫోటోలు తీయడం హాబీగా ఎంచుకున్న ఫర్హాన్ అనేక ప్రాంతాలలో వివిధ చిత్రాలను, సందేశాత్మక దృశ్యాలను, జంతువులను, పోలినటువంటి ఎన్నో అద్భుతమైన ఆకాశ ఫోటోలను తీసిన ఫర్హాన్కు సోమవారం నల్గొండలో ఆయన కెమెరాకు మరొక అద్భుత మేఘాల చిత్రాన్ని చిత్రీకరించారు. సాయంకాల వేళ నల్లగొండలో సూర్యుడు అస్తమిస్తూ మేఘాల చాటున దాగిన ఓ అద్భుతమైన చిత్రాన్ని ఆయన కంటికి చిక్కింది. ఏదో సందేశాన్ని సందేశాత్మకమైన విషయాలను చెప్పే విధంగా ఆ చిత్రం రంగురంగుల నల్లటి పొరలతో కమ్ముకొని పట్టణాన్ని పూర్తిగా కమ్మేసిన మబ్బులతో అద్భుతమైన చిత్రం తీసి సోషల్ మీడియాలో చేరవేస్తున్నారు.

# చిన్న బతుకమ్మకు రెండు రోజు ముందుగానే ప్రారంభమైన బొడ్డెమ్మ పండగలు

### రాజన్న సన్నిధిలో బొడ్డెమ్మ పండగ ప్రారంభం



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బుధవారం అమావాస్య ఉన్న నేపథ్యంలో మంగళవారం చేయాల్సిన బొడ్డెమ్మ పండగ సోమవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి ఇష్టమైన రోజు కావడంతో బొడ్డెమ్మ పండుగను వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి వారి సన్నిధిలో మహిళలు భక్తిశ్రద్ధలతో చేశారు దీంతో పండుగ వాతావరణం నెలకొంది తెలంగాణలో సంస్కృతి సంప్రదాయాలు దాదాపు అన్ని ప్రకృతితో ముడిపడి ఉంటాయి అలాంటి వాటిలో బొడ్డెమ్మ పండుగ ఒకటి బతుకమ్మ బోనాల పండుగలు ఎంత విశిష్టమైనవో బొడ్డె అంటే చిన్న అని అర్థం వస్తుందని బొడ్డెమ్మ అంటే చిన్న పిల్ల అనే అర్థంతో ఈ పండుగ జరుపుకొంటామని మహిళ భక్తులు వెల్లడించారు బాలికలు చిన్నారులు మొదలుకొని మహిళలు దీనిని చేసుకుంటారు ఇది కూడా మట్టి ప్రకృతి తోపూలతో సంబంధం ఉన్న పండుగే కాబట్టి ఇప్పటికే తెలంగాణలో బొడ్డెమ్మ వేడుకలు ప్రారంభమైపోయాయి. ఆదివారం నుంచే మహిళలు బొడ్డెమ్మను చేస్తున్నారు.

# పౌరహక్కులకు భంగం కలిగించవద్దు: డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ

### కులవివక్షతను రూపుమాపేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి
### ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: సెప్టెంబర్ 30**

మునగాల:మండలపరిధిలోని రేపాలగ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ నందు,డిప్యూటీతహసిల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్,సమాజంలో పౌరుల హక్కులకు భంగం కలిగించవద్దనీ అన్నారు. మండల పరిధిలోని, రేపాల గ్రామంలో సోమవారం అధికారులు పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ, పౌరహక్కుల పై ప్రజలకు అవగాహన కల్పించారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కు లపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండా లని పేర్కొన్నారు. పౌర హక్కులకు భంగం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. కుల వివక్ష, అంటరాని తనాన్ని నిర్మూలించాలని, పిల్లలందరినీ స్కూలుకు పంపిం చాలని, మంచి చదువులు చదివించాలని, అంతేకాకుండా బాల్యవివాహాలు నిర్మూలించాలని,వాటిని ప్రోత్సహించ రాదని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిట్ కేసుల గురించి వివరంగా తెలి పారు,అన్ని కులాలు, వర్గాల వారు సోదరభావంతో మెల గాలని సూచించారు.సమాజంలో కుల వివక్షను రూపు మాపేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ,మండలరెవిన్యూ ఇన్స్పెక్టర్ నాపరాజు రామారావు, ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, మండల కార్పొరేషన్ స్పెషల్ అధికారి నాగేందర్, పంచాయతీ సెక్రటరీ బ్రహ్మారెడ్డి, గ్రామపంచాయతీ సిబ్బందిగ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# లాటరీల పేరుతో ప్రజల్ని మభ్యపెడితే కఠిన చర్యలు: ఎస్సై రామ్మూర్తి

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**

కొన్ని గ్రామాలలో దసరా పండగ సందర్భంగా కొంతమంది వ్యక్తులు లాటరీ పేరుతో ప్రజలను మోసం చేస్తూ అక్రమ పద్ధతిలో డబ్బులు సంపాదించాలి అనే ఉద్దేశంతో 100, 200,99, 51 రూపాయలు కొట్టు మేకను పట్టు మరియు గిఫ్టును పట్టు అని మభ్యపెట్టి అక్రమ దందా చేస్తున్నారు. ఇలాంటి వార్తలు వాట్సాప్ లో చెక్కర్లు కొడుతున్నాయి. ఇట్టి లాటరీ సిస్టం తెలంగాణ గవర్నమెంట్ చేత నిషేధించబడింది. ఈ లాటరీ స్కీములను ఎవరైనా కొండమల్లేపల్లి మరియు పరిసర గ్రామాలలో నిర్వహించినట్లయితే వారి పైన చట్ట ప్రకారం చర్య తీసుకోబడునని కొండములపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు.

## జిల్లా ఉత్తమ రక్తదాత పురస్కారానికి ఎంపికైన డాక్టర్ బాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



జాతీయ స్వచ్ఛంద రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉత్తమ రక్తదాతల పురస్కారాల కార్యక్రమానికి ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను ఎంపిక చేయడం జరిగింది.వ్యక్తిగతంగా 74 సార్లు రక్తదానం చేయడమే కాకుండా ప్రభుత్వ వైద్యశాలలో వివిధ చికిత్సల నిమిత్తమై కావలసిన రక్తాన్ని అందించడం కోసం రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయడమే కాకుండా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేస్తున్నందుకు ఈ పురస్కారాన్ని రేపు ప్రభుత్వ వైద్యశాలలో అందజేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 2008 నుండి రక్తదాన కార్యక్రమాల నిర్వహించడం జరుగుతుందని వేలాదిమందికి సకాలంలో రక్తాన్ని అందజేస్తూ రక్తదానం పైన అవగాహన కార్యక్రమాల నిర్వహించడం జరుగుతుందని తలసేమియా చిన్నారుల కోసం సంవత్సర కాలంలోని అత్యధిక యూనిట్ల రక్తాన్ని సేకరించినందుకు గాను భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో కూడా కామారెడ్డి రక్తదాతల సమూహం,ఇంటర్నేషనల్ వైష్ ఫెడరేషన్ ఐవిఎఫ్ లు గుర్తింపు పొందడం జరిగిందని,కామారెడ్డి రక్తదాతలు తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శమని అన్నారు.

## నిజాంసాగర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పి సింధు శర్మ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఆకస్మిక తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి. ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని , ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని జిల్లా ఎస్పి శ్రీమతి సింధుశర్మ ఐపిఎస్ సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బంది పని తీరు గురించి తెలుసుకున్నారు . పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల వివరాలను తెలుసుకొని, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ... ప్రజా సమస్యల పైన వెంటనే స్పందిస్తూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా బరోసా కల్పించాలని, బాధితులకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్ని సంప్రదించవచ్చునని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు ప్రజలు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పోలీస్ స్టేషన్ లో పెట్రోల్ కార్ మరియు బ్లూ కోట్ సిబ్బంది సమర్థవంతంగా విధులు నిర్వహించాలని మరియు 100 డయల్ వస్తే తక్షణమే స్పందించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అన్నారు. పోలీస్ ఆఫీసర్స్ తమకు కేటాయించిన గ్రామాలలో విధిగా పర్యటించాలని ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలని సూచించారు. ప్రజలకు సైబర్ నేరాల పట్ల, సైబర్ నేరగాలు చూపే మోసాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డిఎస్పీ సత్యనారాయణ, బాన్సువాడ రూరల్ సత్యనారాయణ , ఎస్సై సుధాకర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన ప్రొహిబిషన్ మరియు ఎక్సయిజ్ స్టేషన్ భవనాన్ని ప్రారంభించిన మంత్రి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

నిజామాబాదు జిల్లా ఆర్మూర్ పట్టణంలో సోమవారం నాడు నూతనంగా ప్రోహిబిషన్ మరియు ఎక్సయిజ్ స్టేషన్ భవనం నీ ప్రారంభించిన ఎక్సయిజ్, పర్యాటకం, సాంస్కృతిక, పురావాస్తు శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణ రావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, ఆర్మూర్ శాసనసభ్యులు రాకేష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, డిప్యూటీ కమీషనర్ సోమిరెడ్డి, ఏమ్మెల్యే భూపతి రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బిన్ హందన్, కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వినయ్ రెడ్డి, ఎక్సయిజ్ అధికారులు పోలీసులు పాల్గొన్నారు.



# రుణమాఫీ కోసం కదం తొక్కిన అన్నదాత

- రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో గాంధారిలో రాస్తారోకో
- ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలి.
- తక్షణం రైతు భరోసా విడుదల చేయాలి..
- పాడి రైతులకు పెండింగ్లో ఉన్న బిల్లులు చెల్లించాలి
- అన్ని రకాల ధాన్యముకు 500 బోనస్ చెల్లించాలి..



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలంటూ కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో రైతు ఐక్యవేదిక ఆధ్వర్యం లో అన్నదాతలు సోమవారం కదం తొక్కారు.. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా పార్టీలకు అతీతంగా అన్నదాతలు పెద్ద ఎత్తున గాంధారి మండల కేంద్రానికి చేరుకొని భారీ ర్యాలీ నిర్వహించి, ప్రధాన రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాస్ పుస్తకాల ప్రామాణికం ఆధారంగా రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా కింద పదిహేను వేల రూపాయలు వెంటనే విడుదల చేయా లని, పాడి రైతులకు పెండింగ్లో ఉన్న పాల బిల్లు విడుదల చేయాలి, అన్ని రకాల ధాన్యంకు 500 బోనస్ చెల్లించాలి డిమాండ్లతో గాంధారిలో భారీ రాస్తారోకో చేపట్టారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల నుంచి ఎత్తున తరలివచ్చిన అన్నదాతలతో గాంధారి ప్రధాన రహదారి కిక్కిరిసిపోయింది. బారస మాజీ ఎమ్మెల్యే సురేందర్ ఈ ధర్నాలో పాల్గొని రైతులకు సంఘీభావం ప్రకటించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో పెట్టిన విధంగా రైతుల అందరికీ రెండు లక్షల రుణమాఫీ చేసి తీరాలంటూ రైతులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అధికారం రాకముందు ఒక మాట, అధికారం వచ్చిన తర్వాత మరొక మాట కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందంటూ అన్నదాతలు తీవ్ర స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం పై దుమ్మెత్తి పోశారు. అన్నదాతతో పెట్టుకుంటే ఏ ప్రభుత్వం కూడా ఎన్ని రోజులు కూడా నిలపడదు అంటూ రైతులు ప్రత్యక్షంగా కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్చరించారు. పార్టీలకు అతీతంగా అన్నదాతలు ఈ ధర్నాకు తరలివచ్చారు. భారీ ఎత్తున ట్రాక్టర్లలో, వాహనాలలో రైతులు గాంధారి మండల కేంద్రానికి తరలివచ్చారు. ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. తమ డిమాండ్లను తక్షణం ప్రభుత్వం నెరవేర్చాలంటూ అన్నదాతలు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చారు. అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్న అన్నదాతలను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫమైందని రైతులు ఆరోపిస్తున్నారు. పంటలు కోత దశకు వస్తున్న సమయంలో కూడా ఇప్పటివరకు రైతు భరోసా కింద పదిహేను వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పటివరకు వెయ్యలేదంటూ అన్నదాతలు కాంగ్రెస్ ప్రభుత్వం పై మండి పడ్డారు. రైతులను రాజులను చేస్తాం అని గొప్పగా చెప్పుకుం టున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు ఇప్పటికైనా స్పందించండి అన్నదాతలను ఆదుకోవాలని పెద్ద ఎత్తున నిరసన గళం విప్పారు. పెద్ద ఎత్తున రైతులు మహాధర్నకు రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తుగా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. తమ డిమాండ్లతో నెరవేర్చే వరకు తమ ఉద్యమం ఆగదంటూ రైతు ఐక్యవేదిక నిర్వాహకులు ప్రభుత్వానికి హెచ్చరించారు.

## తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ సంస్థ చైర్మన్‌కు ఘనంగా స్వాగతం పలికినం ఎస్టి సంఘాల నాయకులు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పొరేషన్ సంస్థ చైర్మన్ తేజావత్ బెల్లయ్య నాయక్ ముఖ్య అతిథిగా కామారెడ్డి జిల్లా కేంద్రానికి వచ్చిన సందర్భంగా వివిధ ఎస్టి సంఘాల నాయకులు ఆయ నకు ఘనంగా స్వాగతం తెలిపారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పొరే షన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాలకు ఎన్నికలలో చెప్పినట్టుగా చేస్తున్నాడని బస్సులలో ఉచిత ప్రయాణం చెప్పి అందరు మహిళలు ఉచితంగానే బస్సులో ప్రయాణం చేయడం జరు గుతుందని గృహ జ్యోతి కూడా ఇవ్వడం జరుగుతుందని. వంట గ్యాస్ సబ్సిడీ కూడా ఇవ్వడం జరుగుతుందని రైతులకు చెప్పినట్టుగా రెండు లక్షల రుణమాఫీ కూడా చేయడం జరి గిందని, కొన్ని సాంకేతిక ప్రాబ్లం వల్ల కొంతమందికి మాత్రమే రుణమాఫీ కాలేదని వారికి కూడా త్వరలోనే అవుతుందని తెలిపారు. ఎస్టీలకు కూడా కొంతమందికి ఎన్నో ఏళ్ల నుంచి పంట సాగు చేసుకుంటున్నా వారికి పట్టా లేవని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని వారికి కూడా త్వరలోనే పంట పండించుకుని బతుకుతున్న రైతులందరికీ పట్టా పాసుబుక్కులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మంచి పనులను చూసి ఓర్వలేక బిజెపి బిఆర్ఎస్ పార్టీలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని వాటిని ప్రజలు ఎవరు నమ్మడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రాణా ప్రతాప్ రాథోడ్, లం బాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గణేష్ నాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రకాష్ నాయక్, కామారెడ్డి మండల అధ్యక్షులు మోహన్ నాయక్, పులి సింగ్, వినోద్ , గణేష్ ,ప్రకాష్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎం పీటీసీలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## నూతన బోర్‌ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని 15వ వార్డులోని నూతన బోర్ వేయిం చిన మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి. 29-09-2024 రోజున కామారెడ్డి పట్టణంలోని 15వ వార్డులో అశోక్ నగర్ విద్యా భారతిపురం కాలనీలో నీటి సమస్య ఉంది అని కౌన్సిలర్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకు రావడం వల్ల వెంటనే స్పందించి బోర్ వేయించడం జరిగింది సమస్య తీర్చడానికి మున్సిపల్ చైర్మన్ కొబ్బరి కాయ కొట్టి బోర్ ప్రారంభించడం జరిగింది. అనంతరం చైర్ పర్సన్ మా ట్లాడుతూ... చెట్లు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యా వరణాన్ని కాపాడిన వారిమౌతామన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తుందున ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల పరిశుభ్రతను పాటించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ వనిత రామ్మోహన్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## జీవధాన్ ఘటన బాధాకరం.. షబ్బీర్ అలీ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

జీవధాన్ పాఠశాలలో జరిగిన ఘటన చాలా బాధాకరమని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో మీడియాతో మాట్లాడారు. జీవధాన్ పాఠశాలలో ఆరేళ్ళ చిన్నారి పై పీఈటీ వికృత చేష్టల విషయం మీడియా ద్వారా తనకు తెలిసి బాధపడ్డానన్నారు. ఈ విషయమై జిల్లా ఇంఛార్జి మంత్రి కూడా ఆరా తీశారని తెలిపారు. పాఠశాలలో జరిగిన ఆందోళనలో కొందరు అల్లరి మూకలు పోలీసుల పై రాళ్లదాడికి పాల్పడ్డా రని, ఈ దాడిలో సీఐ చంద్రశేఖర్ రెడ్డి తలకు గాయం కాగా ఎస్సై రాజారాం, హజారుద్దీన్ లకు గాయాలయ్యాయని, మరొక హెడ్ కానిస్టేబుల్ కాలు విరిగిందన్నారు. ఈ దాడిని ఖండిస్తున్నానని చెప్పారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ, ఐజీలను కోరారు. అమాయక యువకుల పై కేసులు నమోదు చేయొ ద్దని, అలా చేస్తే భవిష్యత్తులో వారికి ఉద్యోగాల విషయంలో ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. పాఠశాలలో ఆందోళన నేపథ్యంలో పాఠశాల యాజమాన్యం సూచన మేరకు పిల్లలను తీసుకెళ్లడానికి వచ్చిన తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యా రన్నారు. కామారెడ్డి శాంతియుతంగా ఉందని, ఇది కమ్యూనల్ ఇష్యు కాదన్నారు. ఇలాంటి వార్తల సేకరణలో మీడియా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఘటనకు సంబంధించి కొన్ని ఛానళ్లలో అత్యాచారం జరిగిందని, మరికొన్ని ఛానళ్లలో అత్యా చారయత్నం అని వివిధ రకాలుగా వచ్చిందని, ప్రజలు దేనిని నమ్మాలన్నారు. వార్తల సేకరణలో తొందరపాటు జరగకుండా చూడాలని కోరారు. కామారెడ్డి భవిష్యత్తుకు సహకరించా లన్నారు. మంత్రి పదవి అధిష్టానం నిర్ణయం.. మంత్రివర్గంలో చోటు అనేది అధిష్టానం నిర్ణయమని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. దసరా తర్వాత జరగబోయే మంత్రివర్గ విస్తరణలో అవకాశం పై మీడియా అడిగిన ప్రశ్నకు పై విధంగా స్పందిం చారు. మంత్రి పదవి పై ఆశ లేదన్నారు. తాను పదేళ్లు మం త్రిగా ఉన్నానని, ఐదేళ్లు మండలి నాయకునిగా ఉన్నానని తెలి పారు. పదవులు తనకు కొత్త కాదని, మంత్రి పదవి విషయంలో అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు, పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## నిజామాబాదు - వర్ని రోడ్డు - నర్సి రోడ్డుకు శంకుస్థాపన

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



నిజామాబాదు పట్టణంలోని సోమవారం ఎస్ సి ఎస్ డి ఎఫ్ నిధులు 4 కోట్ల 50 లక్షల రూపాయలతో నిజామాబాదు – వర్ని రోడ్డు మరియు 6కోట్ల రూపాయలతో నిజామాబాదు – నర్సి రోడ్డు కు శంకుస్థాపన చేసి ప్రారంభించిన జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు జూపల్లి కృష్ణ రావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహర్ బిన్ హందన్, నగర మేయర్ నీతూ కిరణ్, మాజీ ఏమ్మెల్సీ ఆకుల లలిత, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## అర్జీ దారుల సమస్య పరిష్కరించేందుకే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

అర్జీదారుల సమస్య పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్ర మాన్ని నిర్వహించడం జరుగుతున్నదని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం రోజున సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు ఏర్పాటుచేసిన ప్రజావాణి లో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల అర్జీలను కలెక్టర్ స్వీకరించి, వాటిపై సంబంధిత అధికారులు పరిశీలించి చర్య తీసుకునే విధంగా సూచించారు. ప్రజల సమస్యలపై అధికారులు స్పందించి అర్జీదారునికి సమస్యపై సమాధానం అందజేయాలని సూచించారు. ఈ ప్రజావాణి లో (74) దరఖాస్తులు రావడం జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సీఈవో చందర్ నాయక్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి సురేందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.